PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 40 | విజయవాడ, బుధవారం 10 సెప్టెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Wednesday 10 September 2025 | Rs

రేపు విజయవాడలో ఏచూరి ప్రథమ వర్ధంతి సభ

ప్రజాశక్తి - అమరావతి

ప్రజల ప్రియతమ నేత, సిపిఎం పూర్వ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ ఈ నెల 11న విజయవాడలో నిర్వహించనున్నారు. స్థానిక మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఆరుగంటలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు అధ్యక్షతన నిర్వహించే ఈ సభలో 'వర్ధమాన పరిస్థితులు – సిపిఎం వైఖరి' అనే అంశంపై పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి ప్రసంగించనున్నారు.



టీమిండియాకు తొలి పరీక్ష

8

నేడు యుఎఇతో ఢీ • రాత్రి 8.00గం॥లకు • ఆసియాకప్ క్రికెట్ టోర్నీ



ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించిన రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలుపుతున్న ప్రధాని మోడీ

ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్

- 152 ఓట్ల తేడాతో విజయం
- నేడు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ 15వ ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన పోలింగ్ ప్రక్రియలో ఎన్‌డిఎ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. దీంతో 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందినట్లు ప్రకటించారు. బిఆర్ఎస్, బిజెడి, శిరోమణి అకాళీదళ్ సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. 15 ఓట్లు చెల్లుబాటు కాలేదు. పార్లమెంట్ హౌస్‌లోని వసుధ రూమ్ నెంబర్ ఎఫ్ 101లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. వివిధ పార్టీలకు చెందిన 767 మంది ఎంపిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం ఆరు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టారు. అనంతరం రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సెక్రటరీ జనరల్ పిసి మోడీ ఫలితాలను వెల్లడించారు. విజయం సాధించిన రాధాకృష్ణన్ బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో ప్రమాణస్వీకారం చేయనున్నారు.

పార్లమెంట్‌లో జరిగే ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉభయ సభ సభ్యులు కూడా పాల్గొననున్నారు.

రాధాకృష్ణన్‌కు పలువురు అభినందనలు

ఉపరాష్ట్రపతిగా గెలుపొందిన రాధాకృష్ణన్‌కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షాతో పాటు ఇతర కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అభినందించారు. పార్లమెంట్ సంప్రదాయాలను రాధాకృష్ణన్ కాపాడతారని ఆశిస్తున్నాని, ప్రతిపక్షాలకు సరైన సమయం కేటాయిస్తారని ఆశిస్తున్నామని ఖర్గే అన్నారు.

కల్లోల నేపాల్



ఆందోళనకారులు నిప్పపెట్టడంతో దగ్ధమవుతున్న పార్లమెంట్ భవన సముదాయం

మంటల్లో పార్లమెంట్ • ప్రధాని ఓలి రాజీనామా, అదేబాటలో అధ్యక్షుడు?

ప్రభుత్వ అధినేతల ఇళ్లపై దాడులు

మంత్రులను తరిమికొట్టిన ఆందోళనకారులు

ఖాట్మండు : నేపాల్‌లో చెలరేగిన అసంతృప్తి జ్వాలలు చెలరేగుతూనే ఉన్నాయి. రెండోరోజైన మంగళవారం కూడా నిరసనలు, ఆందోళనల ఉధృతి కొనసాగింది. సోమవారంనాటి పోలీసుల దారుణ చర్యలను ఖండిస్తూ, ప్రభుత్వ అవినీతిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రధాని, అధ్యక్షుడు సహా పలువురు నేతల ఇళ్లకు, పాలక పార్టీ కార్యాలయాలకు ఆందోళన కారులు నిప్పంటించారు. పార్లమెంట్ భవనాన్ని, సుప్రీంకోర్టు భవనాన్ని కూడా వదిలిపెట్టలేదు. పలువురు మంత్రులు, పార్టీల నేతలపై దాడులు కూడా జరిగాయి. ముఖంపై రక్తమోడుతూ, తగలబడుతున్న ఇళ్ల వద్ద కూలబడిపోయిన నేతలకు సంబంధించి పలు దృశ్యాలు, వీడియోలు బయటకు వచ్చాయి. కాంతిపూర్ పబ్లికేషన్స్, ఖాట్మండు పోస్ట్ వంటి పత్రికల కార్యాలయాలు కలిగిన భవనానికి కూడా ఆందోళనకారులు నిప్పంటించారు. ఖాట్మండు లోయలోని మూడు జిల్లాల్లో ఉదయం నుండి కర్ఫ్యూను విధించినప్పటికీ ఆందోళనకారులు ఏమాత్రమూ పట్టించుకోలేదు.

ప్రధాని రాజీనామా

దేశంలో నెలకొన్న అరాచక పరిస్థితుల నేపథ్యంలో మంగళవారం ప్రధాని కె.పి.శర్మ ఓలి తన పదవికి రాజీనామా చేశారు. అధ్యక్షుడుకూడా రాజీనామా చేసినట్లు వార్తలు వచ్చాయి. 'సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొనేందుకు వీలుగా, రాజకీయంగా దీన్ని పరిష్కరించడంలో సాయపడేందుకు" తాను రాజీనామా చేసినట్లు ప్రధాని ఓలి ప్రకటించారు. ఆయన రాజీనామాను అధ్యక్షుడు వెంటనే ఆమోదించారు.

ఆర్మీ బ్యారక్స్‌కు నేతలు...

సైన్యం చేతుల్లోకి పగ్గాలు వెళ్లేలా కనిపిస్తోంది. మంత్రులు, ఇతర నేతలను ఆర్మీ బ్యారక్స్‌లోకి తరలిస్తున్నట్లు వార్తలందాయి. మంత్రుల ఇళ్లపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో హెలికాప్టర్ల ద్వారా వారిని తరలిస్తున్నట్లు ఖాట్మండు పోస్ట్ తెలిపింది. ఆందోళనలు, నిరసనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడాన్ని ఖండిస్తూ ఆరోగ్య శాఖ మంత్రి రాజీనామా చేశారు. దేశంలో సామాజిక మాధ్యమాలపై విధించిన నిషేధాన్ని ప్రభుత్వం ఎత్తివేసినప్పటికీ ఆందోళనకారులు తమ ఆందోళనలను విరమించ లేదు. ప్రధానంగా జెడ్ జనరేషన్ ప్రభుత్వ అవినీతిని తీవ్రంగా ఖండిస్తోంది. సోమవారం ఉధృతంగా ప్రారంభమైన నిరసనలు, ఆందోళనల్లో 19మంది మరణించగా, 400మందికి పైగా గాయపడ్డారు.

సంయమనం పాటించాలి : ఆర్మీ విజ్ఞప్తి

సంయమనం పాటించాలంటూ ఆందోళనకారులకు ఆర్మీ విజ్ఞప్తి చేసింది. దేశ సార్వభౌమాధికారానికి, ప్రాదేశిక సమగ్రతకు కట్టుబడి వున్నామని మిగతా 7లో

కొనసాగుతోన్న ఉపరితల ఆవర్తనం

- 3 రోజులపాటు పిడుగులతో కూడిన వర్షాలు
- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి సగటున 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ తెలిపారు. ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో 3 రోజులపాటు అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 11 నుంచి తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. పిడుగులతో కూడిన వర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలోని భవనాలు, ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్ వద్ద ఉండరాదన్నారు. ఈ నెల 10న అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడే అవకాశముందన్నారు. 11న ఏలూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందన్నారు. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ మిగతా 7లో

పాడేరు ఏజెన్సీలో బెరిబొరార్‌తో నష్టపోతున్న గిరిజన కాఫీ రైతులను ఆదుకోండి

- సిఎంకు వి.శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాడేరు ఏజెన్సీలో బెరిబొరార్ తెగులుతో నష్టపోతున్న గిరిజన కాఫీ రైతులకు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, తెగులు విస్తరించకుండా యుద్ధప్రతిపదికన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కోరారు. ఈ మేరకు మంగళవారం సిఎంకు ఆయేన లేఖ రాశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో ఆర్గానిక్ కాఫీ ఎక్కువ సాగువుతోందని, 2.58 లక్షల ఎకరాల్లో 2.48 లక్షల మంది కాఫీ రైతులు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. మరో లక్ష ఎకరాల్లో కాఫీ పంటల సాగు విస్తరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కాఫీ పంటలకు తెగులు సోకడం ఆందోళన కలిగిస్తోందని, కాఫీ పంట చేతికొచ్చిన సమయంలో బెరిబొరార్ తెగులు తీవ్రంగా వ్యాప్తి చెందుతూ ఉండడంతో ఆదివాసీ కాఫీ రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వివరించారు. తెగులు విస్తరించకుండా యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని కాఫీ తోటలను పరిరక్షించాలని కోరారు. అరకువేలి మండలం చినలబుడు పంచాయతీ పకనకుడిలో ఆగస్టు 28 తేదీన సింగారం, సువర్ణ కాఫీ రైతుతోటలో మొదటగా బెరిబోరర్ తెగులు సోకినట్లు కేంద్ర కాఫీ బోర్డు అధికారులు గుర్తించారని పేర్కొన్నారు. అరకువేలి చినలబుడు పంచాయతీ పకనకుడి 29, మాలివల్స 29, మాలిసింగారం 7, చినలబుడు 5, తుర్రైగూడ గ్రామంలో 2 ఎకరాల్లో బెరిబొరార్ తెగులు సోకిందని పేర్కొన్నారు. చినలబుడు పంచాయతీలో 90 ఎకరాల్లో తెగులు సోకిన ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా ప్రభుత్వం ప్రకటించిందని, సకాలంలో స్పందించి నివారణ చర్యలు తీసుకొని ఉంటే నష్టం చాలా తక్కువస్థాయిలో ఉండేదని వివరించారు. ఇప్పటికే ఈ ప్రాంతానికి గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్ పర్యటించారని, అయినా, ఎలాంటి నిర్దిష్ట చర్యలూ అమలు కాలేదని తెలిపారు. నష్టపోయిన రైతులకు న్యాయం జరగలేదన్నారు. తెగులు సోకిన కాఫీ పళ్లకు కిలో రూ.250, కాఫీ రైతులకు ఎకరానికి 20 వేలు పరిహారం మంజూరు చేస్తామని సిఎం ప్రకటించినట్లుగా అధికారులు చెబుతున్నా అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదని వివరించారు. కాఫీ రైతుల భవిష్యత్‌ను దష్టిలో పెట్టుకొని కిలో రూ.50 కొనుగోలు మిగతా 7లో



'ఉపాధి' కోసం ఉధృత పోరాటాలు

- కార్పొరేట్లు, ధనికులపై పన్నులు వేయాలి
- గ్రామీణ నిరుద్యోగానికి భూ పంపిణీతో చెక్
- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాల్లో కె.విజయరాఘవన్

2

జివిఎ @ 3.57 లక్షల కోట్లు

- జాతీయ వృద్ధి రేటుకన్నా ఎక్కువ
- వృద్ధి అవకాశాల కోసం నిపుణులతో కమిటీ
- జిఎస్‌డిపిపై సమీక్షలో సిఎం చంద్రబాబు వెల్లడి



ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో స్థూల విలువ జోడింపు (జివిఎ) 3,57,894 కోట్లకు చేరుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసిక వృద్ధి గణాంకాలను ప్రణాళిక శాఖ సమర్పించగా, దానిపై సమీక్షించారు. ప్రస్తుతం ఎంత వృద్ధి ఉంది, ఇంకా ఎంత సాధించాల్సి ఉందన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ జాతీయ వృద్ధి రేటుకన్నా రాష్ట్ర వృద్ధి ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. సుస్థిర ఆర్థిక వ్యవస్థ కోసం వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనాలు వేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. అందుకు తగ్గ కార్యాచరణ తయారుచేసుకోవాలన్నారు. తొలి త్రైమాసికంలోనే రెండంకెల వృద్ధి సాధించడంపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యం 17.1 శాతాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం, సాధించిన లక్ష్యాలను విశ్లేషించుకుని ముందుకు సాగాలన్నారు. సముద్రతీరంతోపాటు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్న నీటి వనరులను కూడా ఉపయోగించుకోవడం ద్వారా వృద్ధిని మెరుగుపరచుకోవాలని సూచించారు. ఇటువంటి అనేక రంగాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. దీనికోసం నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సూచించారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం 17.08 శాతం వృద్ధి ఉందని, దీనిని 25 శాతం వరకు పెంచేందుకు అవకాశాలున్నాయని పేర్కొన్నారు.


పరిశ్రమల్లో 11.91 శాతం

రంగాల వారీగా అధ్యయనం చేస్తే పారిశ్రామిక రంగంలో 11.91 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు వివరించారు. సేవా రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం వృద్ధి నమోదుకాగా, జివిఏలో 10.76 శాతం వృద్ధి నమోదైనట్లు వారు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి పశు పోషణ ఉత్పత్తి విలువ 46,751 కోట్లుతో 6.65 శాతం వృద్ధి నమోదు చేయగా, మత్స్య విభాగంలో 32,110 కోట్లతో 14.52 శాతం, మాంస ఉత్పత్తిలో ఎనిమిది శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు చెప్పారు. పరిశ్రమల రంగంలో క్వారీలకు సంబంధించి 10,686 కోట్లతో 43.54 శాతం వృద్ధి, తయారీ రంగంలో 40,515 కోట్లతో 9.93 శాతం, నిర్మాణ రంగంలో 31,550 కోట్లతో 9.57 శాతం వృద్ధి నమోదైనట్లు వివరించారు.

సేవా రంగానికి సంబంధించి హెూటళ్లు, రవాణా, పర్యాటక విభాగంలో 25,702 కోట్లతో 17.92 శాతం, రియల్ ఎస్టేట్ విభాగంలో 34,324 కోట్లతో 11.70 శాతం వృద్ధి నమోదుకాగా, రాష్ట్రానికి వచ్చిన పర్యాటకుల సంఖ్య 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగినట్లు వివరించారు. విమానయాన ప్రయాణీకులు కూడా 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

ఉల్లి కొనుగోలుకు ని'బంధనాలు'

- మార్క్‌ఫెడ్ ద్వారా మూడు రోజులే కొనుగోలు
- తరువాత బోనస్ అంటూ ప్రకటన
- ఇ-క్రాప్ సర్టిఫికెట్ ఉంటేనే డబ్బులు
- ఆందోళనలో రైతులు



ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

ఉల్లి కొనుగోళ్లలో నిబంధనలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మూడు రోజులే కొనుగోలు చేసింది. ఆ తర్వాత నుంచి వ్యాపారుల దాయాదాక్షిణ్యాలకే వదిలేసింది. క్వింటాలు ఉల్లిని రూ.1,200 కంటే తక్కువకు వ్యాపారులు కొంటే, ఆ వ్యత్యాసపు ధరను తర్వాత భర్తీ చేయనున్నట్టు ప్రకటించింది. మిర్చి విషయంలోనూ ప్రభుత్వం అప్పట్లో ఈ విధంగా హామీ ఇచ్చినా అమలు కాలేదు. అదే విధంగా ఉల్లి బోనస్‌కు సంబంధించి ఏడేళ్ల క్రితం బకాయిలు ఇప్పటికీ చెల్లింపు జరగలేదు. దీంతో, ప్రభుత్వం మాటలపై ఉల్లి రైతుల్లో సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఖరీఫ్‌లో కర్నూలు జిల్లాలో ఉల్లి సాధారణ సాగు 43,817 ఎకరాలు కాగా, ఈ ఏడాది 26,696 ఎకరాల్లో మాత్రమే సాగైంది. ఎకరం విస్తీర్ణంలో ఉల్లి సాగుకు రూ.1.50 లక్షల వరకూ ఖర్చవుతోంది. గతేడాది గరిష్టంగా క్వింటాలుకు రూ.3,989 రాగా, ఈ ఏడాది రూ.1,599 మాత్రమే వచ్చింది. గతేడాది కనిష్టంగా క్వింటాలుకు రూ.679 రాగా, ఈ ఏడాది రూ.501కి పడిపోయింది. దీంతో, రైతులు రోడ్డెక్కడంతో ప్రభుత్వం స్పందించి క్వింటాలు ఉల్లిని రూ.1200కు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించింది. ఈ ధర రైతులకు ఏ మాత్రమూ గిట్టుధర కావడం లేదు. ప్రభుత్వం ఈ నెల ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు మొత్తం 1,226 టన్నుల ఉల్లిని మాత్రమే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసింది. నిల్వ చేసుకోవడానికి అవకాశం లేదనే సాకుతో నాల్గో తేదీ నుంచి కొనుగోలు నిలిపివేసింది. వ్యాపారులకే అమ్ముకోవాలని తేల్చి చెప్పింది. హెూటళ్ల యాజమాన్యాలు, బడా వ్యాపారులు కొనుగోలు చేయాలని కోరింది. ట్రేడర్లు రూ.1200 కంటే తక్కువకు కొనుగోలు చేస్తే ఆ వ్యత్యాసం మొత్తాన్ని బోనస్‌గా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకంతోపాటు రైతు భరోసా కేంద్రం నుంచి ఇ-క్రాప్ నమోదు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని నిబంధన పెట్టింది. దీంతో ఇ-క్రాప్ నమోదు చేయని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నిబంధన వల్ల కౌలు రైతులు కూడా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కర్నూలు మార్కెట్ యార్డులో ఆదివారం ఉల్లికి బహిరంగ వేలం మిగతా 7లో

ఇవిఎంలతో స్థానిక ఎన్నికలు

- ప్రభుత్వంతో సంప్రదిస్తాం :నీలం సహాని

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్థానిక సంస్థల ఎన్నికలు ఇవిఎంలతో నిర్వహించే అంశం ప్రభుత్వంతో సంప్రదిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనరు నీలం సహాని తెలిపారు. విజయవాడ బందరు రోడ్డులోని ఎన్నికల కమిషన్ కార్యాలయంలో మంగళవారం ఆమెను కలిసిన మీడియా ప్రతినిధులతో కొద్ది సేపు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో నిర్వహించేందుకు వీలుగా కసరత్తు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది అక్టోబరు 15లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. 16నుంచి నవంబరు 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంటుంది. నవంబరు 1నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారులు నియామక ప్రక్రియ పూర్తి చేయాలి. నవంబరు16నుంచి 30లోగా పోలింగ్ తేదీలు ఖరారుతో పాటు ఇవిఎంలు సిద్ధంచేయడం వంటివి చేయాల్సి ఉంటుంది. డిసెంబరు 15లోగా రిజర్వేషన్లు ఖరారు, అదే నెల చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి 2026 జనవరిలో నోటిఫికేషన్ జారీ చేసి అదే నెలలో ఫలి తాలు ప్రకటించాల్సి ఉంటుందని సహాని పేర్కొన్నారు.



నెల్లూరులో విఆర్‌సి సెంటర్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న రైతులు, వైసిపి శ్రేణులు

'అన్నదాత పోరు'పై నిర్బంధం

- అడుగడుగునా అడ్డగింతలు
- మాజీ మంత్రులు, వైసిపి ఎమ్మెల్యేల గృహనిర్బంధం
- రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌డిఒలకు వినతిపత్రాలు అందజేత

ప్రజాశక్తి - యంత్రాంగం

వైసిపి చేపట్టిన అన్నదాత పోరుపై సర్కారు నిర్బంధం ప్రయోగించింది. ఎరువులను పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని రైతులు, వైసిపి శ్రేణులు చేపట్టిన పోరును పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. భారీగా తరలివచ్చిన వైసిపి శ్రేణులు, రైతులను నిలువరించేందుకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. తాము శాంతియుతంగా నిరసన చేపడతామని, అనుమతినివ్వాలని వైసిపి శ్రేణులు కోరినా పోలీసులు నిరాకరించారు. దీంతో బారికేడ్లను తోసుకుంటూ నిరసన ర్యాలీలు, ప్రదర్శనలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌డిఒలకు వినతిపత్రాలు అందజేశారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను పోలీసులు ముందస్తుగా గృహనిర్బంధం చేశారు. రైతులను ఆదుకోవడంతో వ్యవసాయ మంత్రి విఫలమయ్యారని, వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

శ్రీకాకుళంలో ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేసేందుకు వెళ్తున్న నాయకులను మిగతా 7లో

పిఎంఎవై 2.0 లబ్ధిదారుల గుర్తింపు వేగవంతం

- పార్థసారధి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రధానమంత్రి ఆవాస్ యోజన యోజన (పిఎంఎవై)-2.0 లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి పార్థసారధి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో నిర్మాణంలోని ఇళ్ల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిఎంఎవై -1.0కింద వివిద దశల్లో ఉన్న 94,952 ఇళ్లు డిసెంబరు నెలాఖరుకి పూర్తి చేయాలన్నారు. హుద్‌హుద్‌లో ఇళ్లు పూర్తి చేసిన వాటిని అప్పగించాలని విశాఖపట్టణం జిల్లా అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలో హౌసింగ్ డైరెక్టర్ శివప్రసాద్ , పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సిఐటియు నుంచి సోమయ్య బహిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఐటియు రాష్ట్ర కౌన్సిల్, కమిటీ సభ్యులుగా ఉన్న బి సోమయ్యను (ఏలూరు) సిఐటియు, ఇతర అన్ని సంఘాల బాధ్యతల నుంచి బహిష్కరించినట్లు యూనియన్ రాష్ట్ర కమిటీ తెలిపింది. సిఐటియు పద్ధతులకు, క్రమశిక్షణకు భిన్నంగా వ్యవహరించినందుకు ఆయనను బహిష్కరిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇక నుంచి సిఐటియుకు, సోమయ్యకు ఎటువంటి సంబంధం లేదని, ఆయన చర్యలకు సిఐటియు సంఘాలేవీ బాధ్యత వహించవని, కార్మికులంతా ఈ అంశాలన్నీ గ్రహించాలని తెలిపారు.

మరోసారి ఎసిబి కస్టడీకి ఐపిఎస్ సంజయ్

- న్యాయవాది సమక్షంలో విచారణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కేసులో ఇప్పటికే అరెస్టయిన ఐపిఎస్ అధికారి సంజయ్‌ను విజయవాడ ఎసిబి కోర్టు ఈ నెల 10, 11 తేదీల్లో కస్టడీలో విచారించేందుకు బుధవారం ఎసిబి కోర్టు అనుమతించింది. విచారణను న్యాయవాది సమక్షంలో ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు చేయొచ్చని ఉత్తర్వుల్లో కోర్టు స్పష్టం చేసింది. విచారణకు ముందు, తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఎసిబి కోర్టు పేర్కొంది. సంజయ్‌ను కస్టడీలో మూడు రోజులు విచారించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఎసిబి కోర్టు రెండోసారి కస్టడీకి ఇవ్వడం గమనార్హం.

సమాచార శాఖలో ఉద్యోగోన్నతులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమాచార శాఖలో సహాయ సంచాలకులకు ఉప సంచాలకులుగా ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ (పొలిటికల్) ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సహాయ సంచాలకుల నుంచి ఉప సంచాలకులుగా ఉద్యోగోన్నతులు పొందిన వారిలో పి వెంకటరాజు గౌడ్, ఎం భాస్కర నారాయణ, ఎన్ వేలాయుదం, పి వేణుగోపాల్ రెడ్డి, డి రమేష్, ఎల్ రమేష్ ఉన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

భార్యను హత్య చేసిన భర్త

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్


శిరీష (ఫైల్ ఫోటో)

కుటుంబ కలహాలు, అనుమానంతో భార్యను భర్త హత్య చేసిన సంఘటన నంద్యాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...నగరంలోని ఎన్‌జిఒ కాలనీ ఓం శాంతి జ్ఞాన కేంద్రం వెనుకాల శిరీష (45), సాయినాథ్ శర్మ దంపతులు నివసిస్తున్నారు. భార్యపై అనుమానంతో తరుచూ వేధించేవాడు. ఈ క్రమంలో మంగళవారం శిరీషపై కత్తితో దాడి చేసి హతమార్చాడు. అనంతరం టుటౌన్ పోలీస్ స్టేషన్‌లో సాయినాథ్ శర్మ లొంగిపోయాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



జాతీయ సమావేశాల్లో ప్రసంగిస్తున్న కె విజయరాఘవన్

'ఉపాధి' కోసం ఉధృత పోరాటాలు

కార్పొరేట్లు, ధనికులపై పన్నులు వేయాలి

గ్రామీణ నిరుద్యోగానికి భూ పంపిణీతో చెక్

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాల్లో కె.విజయరాఘవన్

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం బలోపేతం కోసం ఉధృత పోరాటాలు నిర్వహించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కె.విజయరాఘవన్ పిలుపునిచ్చారు. కడప జిల్లాలో మూడ్రోజులపాటు జరగనున్న అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాల్లో రెండో రోజైన మంగళవారం హరిత హోటల్ ప్రాంగణంలో సంఘం జెండాను ఆవిష్కరించారు. మృతవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం సమావేశ మందిరంలో సిపిఎం అగ్రనేతలు పుచ్చలపల్లి సుందరయ్య, విఎస్.అచ్యుతానందన్, సీతారాం ఏచూరి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించి దేశంలో అమరులైన ప్రజాసంఘాల నాయకులకు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఆ తర్వాత జాతీయ సమావేశాలను ఉద్దేశించి విజయరాఘవన్ మాట్లాడుతూ ఎపిలో భూసేకరణ, భూసమీకరణ పేరుతో రైతులకు నష్టం చేస్తూ చంద్రబాబు లబ్ధిపొందుతున్నారని విమర్శించారు. హైదరాబాద్ నగరంలోనూ రింగు రోడ్ల ఏర్పాట్ల పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి కూడా ఆ విధంగానే చేస్తున్నారని అన్నారు. దేశంలో వ్యవసాయాభివృద్ధి తిరోగమనంలో ఉందని తెలిపారు. భూమిలేని పేదలు ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వలసలు వెళ్తున్నారన్నారు. వలసల వల్ల పేదల జీవన ప్రమాణాలకు ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను కేంద్రంలోని బిజెపి అమలు చేస్తుండడంతో మైనార్టీల్లో అభద్ర ఏర్పడిందన్నారు. హిందుత్వ విధానాలు కుల, మతాల మధ్య విభజన తెస్తున్నాయని తెలిపారు. వ్యవసాయ కార్మికులు, కలిసివచ్చే ఇతర సంస్థలను, సంఘాలను కలుపుకుని ఉధృత పోరాటాలు నిర్వహించాలన్నారు. బిజెపి వివక్షాపూరిత విధానాలు రాజ్యాంగ వ్యతిరేకమని తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ హిందుత్వ అజెండాను ఓడించాల్సిన అవసరం ఉందన్నారు.

పేదరిక నిర్మూలనకు భూ పంపిణీయే దివ్యౌషధం -మాది త్రిబులింజన్ : బి వెంకట్

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు భూ పంపిణీయే దివ్యౌషధమని తెలిపారు. దళితులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మహిళల శ్రమ కారణంగా సంపద వృద్ధి అవుతోందన్నారు. కానీ, వారికి దక్కాల్సిన వాటా దక్కడం లేదని వివరించారు. కార్పొరేట్లుకు, అత్యంత ధనికులకు మాత్రమే లబ్ధి చేకూరుతోందన్నారు. పి-4 పథకం పేరుతో పేదలను ధనికులకు దత్తత ఇవ్వడం వెనుక పేదల వనరులను దోచుకునే కుట్రకోణం ఉందని వివరించారు. ఇటువంటి విధానం వల్ల ఎటువంటి ఉపయోగమూ లేదన్నారు. కార్పొరేట్లు, ధనికులపై పన్నులు వేయడం ద్వారా సమకూరే నిధులను సమర్థవంతంగా పేదల అభ్యున్నతికి మళ్లిస్తే పేదరికం మాయమవుతుందని తెలిపారు. దేశంలోని 40 కోట్ల ఎకరాల్లో 12 కోట్ల ఎకరాలు ధనికుల చేతుల్లోనే ఉన్నాయన్నారు. ఈ భూములను వ్యవసాయ కార్మికులకు, పేదలకు పంపిణీ చేస్తే గ్రామీణ నిరుద్యోగాన్ని రూపుమాపవచ్చని తెలిపారు. పేదల కొనుగోలు శక్తి పెరగడానికి భూ పంపిణీ చేయడమే సరైన మార్గమని, ఇటువంటి అంశాలపై కౌన్సిల్ సమావేశాల్లో చర్చిస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు, కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మీది కార్పొరేట్లు, మతోన్మాదంతో కూడిన డబులింజన్ అయితే, మాది వ్యవసాయ కార్మికులు, రైతులు, కార్మికులతో కూడిన త్రి బులింజన్ అని పేర్కొన్నారు. ఎపిలో రాజ్యాంగ పరిరక్షణ సంస్థలు ఏర్పడడం సంతోషకరమన్నారు.

రాష్ట్రంలో ఆరు సమస్యలపై పోరాటం : దడాల సుబ్బారావు

కార్యదర్శి నివేదిక అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రతినిధుల చర్చల సారాంశాన్ని ఈ సమావేశంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు వివరించారు. రాష్ట్రంలో ప్రధానంగా ఆరు సమస్యలపై సంఘం పనిచేసిందన్నారు. 14 జిల్లాల్లో 1,504 కేంద్రాల్లో 4,940 ఎకరాలకు సంబంధించి భూపోరాటాలు చేశామని, నాలుగు వేల ఎకరాల్లో సంఘం ఆధ్వర్యంలో జెండాలను పాతామని తెలిపారు. శ్రీసత్యసాయి, కడప, ఏలూరు, నెల్లూరు, విశాఖ, పార్వతీపురం, తిరుపతి జిల్లాల్లో ఈ పోరాటాలు జరిగాయని వివరించారు. ఇళ్ల స్థలాలు, భూనిర్వాసితుల సమస్యలపైనా పోరాడామన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమించామని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ సమస్యలపైనా, స్థానిక సమస్యలపైనా పోరాడామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం బలవంతపు భూసేకరణ చేపట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2013 భూ సేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా లక్షలాది ఎకరాలను ధారాదత్తం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో గుత్తి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సోలార్ ప్రాజెక్టులకు భూములను బలవంతంగా తీసుకుని రైతులకు అన్యాయం చేస్తున్నారని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘాల జాతీయ నాయకులు విక్రమ్‌సింగ్, అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూకృష్ణన్, మహిళా వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కన్వీనర్ లలితాబాలన్, కేరళ వ్యవసాయ కార్మిక సంక్షేమ సంఘం బోర్డ్ చైర్మన్ చంద్రన్, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, మహిళా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ శివ నాగరాణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మనోహర్, కార్యదర్శి రామ్మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శివకుమార్, వి.అన్వేష్, దేశంలోని 22 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.


ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డి.రమాదేవి తదితరులు

మార్క్సిజం లేకుండా సమానత్వం సాధించలేం...

- ఏచూరి వర్ధంతి సభలో డి రమాదేవి

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

సామాన్య ప్రజలు కలలుగన్న ఆర్థిక వ్యవస్థ ఏర్పడడానికి సమాజంలో మార్పు రావాలని, మార్క్సిజం ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి పేర్కొన్నారు. మార్క్సిజం లేకుండా సమానత్వం సాధించలేమన్నారు. మంగళవారం సాయంత్రం ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో సిపిఎం పూర్వ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు జాలా అంజయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'వర్తమాన రాజకీయ పరిస్థితులు-సిపిఎం వైఖరి' అంశంపై పార్టీ జిల్లా ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు అధ్యక్షతన జరిగిన సదస్సులో రమాదేవి మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని మత సమాజం, కుల సమాజం భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రామ్, రహీమ్ ఒక్కడే అన్నందుకు గాంధీని హత్యగావించిన ఆర్‌ఎస్‌ఎస్ వంటి మతచాంధసవాదుల పాలనలో, మతం చాటున పెట్టుబడిదారీ వ్యవస్థ బలపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో దళితుల హక్కుల హననం కొనసాగడం ఆందోళనకరమన్నారు. దళితుల హక్కులపై దర్బన్‌లో జరిగిన సదస్సులో ప్రపంచ దేశాల్లో సంపన్నులు, పేదల మధ్య ఉన్న సమస్య పోవాలన్న చర్చపై భారతదేశంలో పేదలు సంపన్నులతోపాటు మతం, కులం అనే అంశం అంతం కావాలని ఏచూరి ప్రస్తావించిన అంశాన్ని ఈ సందర్భంగా రమాదేవి గుర్తు చేశారు. ప్రపంచ దేశాల హక్కులను హరించేలా అమెరికా వ్యవహరిస్తోందని, ఇందుకు ట్రంప్ విధించిన అత్యధిక సుంకాలే నిదర్శమని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రకాశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, నగర నాయకులు జి.రమేష్ మాట్లాడారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న కె లక్ష్మణరావు

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు

- ఎస్ఎఫ్ఐ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే వాటిని నిర్మించి, నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. ఈ విషయంపై విద్యార్థి సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలంటూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్న కుమార్ ప్రవేశపెట్టిన తీర్మానాన్నికి అన్ని సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. 'ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ - విద్యార్థుల భవిష్యత్తు' అనే అంశంపై మంగళవారం ఈ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ రావు అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ.. విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండాలన్నారు. ఇప్పటికే సాధారణ విద్యలో 50 శాతానికిపైగా ప్రైవేటు పరమైందని, వైద్య విద్య పేద విద్యార్థులకు, వైద్య సేవలు పేదలకు అందుబాటులో లేవన్నారు. రాష్ట్రంలో ఉన్న 10 వైద్య కళాశాలలకు అదనంగా మరో 17 వైద్య కళాశాలలను కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు. వీటిలో 10 కళాశాలలను పిపిపి విధానంలో చేపట్టాలని ఇటీవల మంత్రి వర్గం తీర్మానించడం సరైంది కాదన్నారు. దీనిని పిడిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. దీని వల్ల వైద్య కళాశాలల్లో సీట్లు పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండవన్నారు. కళాశాలతోపాటు అనుబంధంగా నిర్వహించే ఆసుపత్రులు ప్రైవేటు పరం అవడంతో పేదలకు ఉచిత వైద్యం అందే అవకాశం ఉండదన్నారు. ఈ అంశాన్ని వచ్చే శాసన మండలి సమావేశంలో ప్రస్తావించనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయం వల్ల భవిష్యత్తులో పేద విద్యార్థులకు వైద్య విద్య అందే అవకాశం లేదన్నారు. విద్యార్థి సంఘాలు జెఎసిగా ఏర్పడి ఐక్య కార్యాచరణతో ముందు సాగాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న కళశాలలను సందర్శించాలన్నారు. జన చైతన్య వేదిక నాయకులు లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ.. కొత్తగా మంజూరైన వైద్య కళాశాలల నిర్మాణానికి అయ్యే ఖర్చులో కేంద్రమే 60 శాతం భరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం 40 శాతం మాత్రమే ఖర్చు చేయాల్సి ఉందన్నారు. ఈ మాత్రం ఖర్చు కూడా చేయలేమని చెప్పి కళాశాలను ప్రైవేటు పరం చేయడం తగదన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం కాకుండా ఐక్యంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, వైఎస్‌ఆర్ఎస్‌యు రాష్ట్ర నాయకులు చైతన్య బాబు, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రఫీ, టాక్స్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు ఎం.వి ఆంజనేయులు, టిపిఎ నాయకులు సాంబిరెడ్డి, పిటిఎల్‌పి నాయకులు ఎం.సూర్యారావు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వై.కేశవరావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి, ప్రజా నాట్యమండలి కార్యదర్శి అనిల్, ఎంబివికె కేంద్రం ప్రతినిధి రామరాజు, మెడికల్ విద్యార్థులు ప్రేమ్‌కుమార్, హస్మి, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, కృష్ణా జిల్లా కార్యదర్శి సమరం ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

తురకపాలెంను సందర్శించిన ప్రజారోగ్య వేదిక బృందం


ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మెలియాయిడోసిస్ ప్రబలిన నేపథ్యంలో ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యాన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సాయిప్రసాద్ బృందం మంగళవారం గ్రామాన్ని సందర్శించింది. బాధితుల ఇళ్లకు వెళ్లి మరణాలకు గల కారణాలను అడిగి తెలుసుకుంది. చనిపోయిన వారి శరీరంపై గడ్డలు ఉన్నట్లు మృతుల కుటుంబ సభ్యులు తెలిపారు. బ్యాక్టీరియాతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ప్రాణాంతకం అవుతుందన్నారు. కాలుష్యానికి కారణంగా భావిస్తున్న క్వారీలోని నీటిని బృందం పరిశీలించింది. సాయిప్రసాద్‌తో పాటు గ్రామాన్ని సందర్శించిన వారిలో ప్రజారోగ్య వేదిక జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరావు, కోశాధికారి పి.ఎస్.ఎస్ శేఖర్‌రెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ఉదయ భాస్కర్, టి.జాన్‌బాబు, విశ్రాంత వ్యవసాయ శాఖ ప్రొఫెసర్ ఎన్ వేణుగోపాలరావు, అగ్రికల్చర్ రిటైర్ ప్రొఫెసర్ టి వి రత్నారావు, మెడికల్ రిప్రజెంటేటివ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ మల్లికార్జునరావు, జెవివి నాయకులు ప్రతాప్‌సింగ్, హనుమంతరాజు, సిఐటియు నాయకులు షేక్.ఖాశింషహీద్, డి.దీన్‌రాజ్ తదితరులు ఉన్నారు.


బాధితులతో మాట్లాడుతున్న డాక్టర్ సాయిప్రసాద్

ఎన్‌సిడిసి బృందం సమీక్ష

తురకపాలెం గ్రామాన్ని జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం (ఎన్‌సిడిసి) ఆధ్వర్యంలో వైద్య నిపుణుల బృందం సందర్శించి, ఇన్ఫెక్షన్‌కు కారణాలను విశ్లేషించింది. నియంత్రణ చర్యలను సమీక్షించింది. గ్రామంలో అసాధారణ మరణాలపై ఎన్‌సిడిసి సంయుక్త సంచాలకులు డాక్టర్ హేమలత, డాక్టర్ ప్రవీణ్ నిపుణుల బృందం కారణాలను పరిశీలించింది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ తొమ్మిది వరకు నిర్వహించిన వైద్య శిబిరంలో 415 రక్త నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించారు. గ్రామంలో ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ ఏడు వరకూ మొత్తం ఏడు కేసులు (రెండు మెలియాయిడోసిస్, ఐదు అనుమానిత) నమోదయ్యాయి. వీరిలో ఆరుగురు జిజిహెచ్‌లో, ఒకరు ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వీరందరు ఆరోగ్యంగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు.



ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో వైద్యులదే ముఖ్యపాత్ర

- గవర్నరు అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో వైద్యులదే ముఖ్యపాత్ర అని గవర్నరు అబ్దుల్ నజీర్ తెలిపారు. 'మందులు వ్యాధులను నయం చేస్తాయి. కానీ వైద్యులు చిరునవ్వుతో పలకరింపే రోగులను నయం చేయగలదు' అని మానసిక వైద్యుడు, విశ్లేషకుడు కార్ల్‌జంగ్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా గవర్నరు ఉటంకించారు. విజయవాడ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ 27, 28 స్నాతకోత్సవం తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పట్టాలు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు వాటిని ప్రదానం చేశారు. వైద్య విద్యలో రాష్ట్రం అన్ని విధాలుగా అగ్రగామిగా దూసుకుపోతోందన్నారు. స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఢిల్లీ నేషనల్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్, చీఫ్ ఎగ్జివ్‌క్యూటివ్ ఆఫీసరు ఒపి యాదవ్ మాట్లాడుతూ.. ఎన్‌టిఆర్ యూనివర్సిటీ నుంచి (గౌరవ డాక్టరేట్) తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆరోగ్య సంరక్షణను వేగంగా మారుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

'అన్నదాత పోరు' విజయవంతం : వైసిపి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత పోరు విజయవంతమైందని వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పరెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించినా రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారని వివరించారు. 74 ఆర్‌డిఒ, సబ్ కలెక్టరేట్ల వద్ద నిరసనలు జరిగాయన్నారు. పోలీసులు కేసులు పెడతామని హెచ్చరించినా.. లెక్క చేయకుండా రైతులు వేలాదిగా తరలివచ్చారని వివరించారు. పంటలకు గిట్టుబాటు ధర, ఉచిత పంటల బీమా అమలు, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాము ఆందోళనకు పిలుపునిచ్చామని పేర్కొన్నారు. పోలీసులు ఎక్కడికక్కడ గ్రామస్థాయి నాయకులకు నోటీసులిచ్చి కార్యక్రమంలో పాల్గొంటే కేసులు పెడతామని బెదిరింపులకు దిగారని అన్నారు. అయినా రైతులు పెద్దయెత్తున తరలివచ్చారని పేర్కొన్నారు.

తెలుగు జాతికి టిడిపి, జనసేన, వైసిపి ద్రోహం

- ఎపిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి, జనసేన, వైసిపి తెలుగు జాతికి తీరని ద్రోహం చేశాయని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా దేశంలోని అత్యున్నత పదవికి తెలుగుబిడ్డ పోటీ పడితే విస్మరించి, ఆర్‌ఎస్‌ఎస్ వాదికి ఎంపిలతో ఓటు వేయించిన టిడిపి, జనసేన, వైసిపి అధ్యక్షులు చరిత్ర హీనులని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పార్టీల నాయకులకు తెలుగు జాతి ప్రయోజనాల కంటే స్వలాభమే ముఖ్యమని నిరూపితమైందన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఆర్‌ఎస్‌ఎస్ అభ్యర్థికి టిడిపి, జనసేన, వైసిపి ఓటు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలుగు బిడ్డ, న్యాయ నిపుణులు జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఓటు వేయకపోవడం అత్యంత బాధాకరమన్నారు. తెలుగు పార్టీలు తెలుగు బిడ్డకు మద్దతుగా నిలవకపోవడం అత్యంత బాధాకరమన్నారు. జాతీయ స్థాయిలో తెలుగు జాతికి జరిగిన ఘోర అవమానమన్నారు. వీరికి రాష్ట్రానికి బిజెపి చేసిన మోసం కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. హోదా, రాజధాని నిర్మాణం, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి అంశాలపై చంద్రబాబు, పవన్‌కల్యాణ్.. ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉంటూ ప్రతిపక్ష పార్టీల అభ్యర్థిని కాదని, అధికార పక్ష అభ్యర్థికి వైసిపి మద్దతు ఇవ్వడం ప్రపంచంలోనే ఒక వింతగా పేర్కొన్నారు.


సూపర్ హిట్ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు

రాష్ట్రంలో యూరియా కొరత లేదు

- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - అనంతపురం ప్రతినిధి

రాష్ట్రంలో యూరియా కొరత లేదని, రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసామని చెబుతూ 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో బుధవారం అనంతపురంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు ఆయన మంగళవారం అనంతపురం వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో యూరియా అందుబాటులో లేదనే ప్రచారం జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. యూరియా దొరకదేమోనన్న అనుమానంతో అదనంగా కొనుగోలు చేయడం వల్ల సమస్య తలెత్తుతోందని చెప్పారు. రాష్ట్రానికి 6.22 లక్షల మెట్రిక్ టన్నులు అవసరమవ్వగా 6.75 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చినట్టు తెలిపారు. ఇంకా 49 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిలువ ఉందన్నారు.

జెత్వాని కేసులో... ఐపిఎస్‌ల సస్పెన్షన్ గడువు పొడిగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముంబయి సినీ నటి కాదంబరి జత్వాని కేసులో అధికార దుర్వినియోగానికి పాల్పడిన కేసులో ఇప్పటికే సస్పెన్షన్‌లో ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు, మరో ఐపిఎస్ అధికారి కాంతిరాణాటాటా సస్పెన్షన్ గడువును మరో ఆరు నెలల పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం జీఓ ఆర్‌టి నెంబర్లు 1649, 1650లను విడుదల చేసింది. ఈనెల2న సమావేశమైన రివ్యూ కమిటీ వీరిద్దరిపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు కీలకదశలో ఉందని, ఈనేపథ్యంలో వీరిద్దరిపై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తే సాక్ష్యాలు తారుమారయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో వీరిద్దరిపై సస్పెన్షన్ కాలాన్ని 2026 మార్చి 8 వరకు (6నెలలు) పొడిగించాలంటూ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈక్రమంలో వీరిద్దరి సస్పెన్షన్ కాలాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రోడ్డెక్కిన ఆటో కార్మికులు

విజయవాడలో ఆటోలతో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ

స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి పథకం ప్రకటిస్తానని టిడిపి కూటమి ప్రభుత్వం మోసం చేయడంతో తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆటో కార్మికులు పెద్దఎత్తున నిరసన తెలిపారు. మంగళవారం వందలాది ఆటోలతో బిఆర్‌టిఎస్ రోడ్డు నిండిపోయింది. కిలోమీటర్ల పొడుగునా ఆటోలు నిలిపి నిరసన తెలిపారు.

ఉచిత బస్సు సదుపాయంతో రోడ్డున పడ్డ ఆటో కార్మికులందరికీ ఏడాదికి రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించాలని, వడ్డీ లేని ఆటో రుణాలు ఇవ్వాలని, ఓలా, ఊబర్, రాపిడో వంటి సంస్థల దోపిడీని అరికట్టాలని, ఆటో గ్యాస్, ఇన్సూరెన్స్ రేట్లలో రాయితీలు కల్పించాలని, పోలీసు, రవాణా శాఖ పెనాల్టీలను పెంచిన జిఒ 21 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమను ఆదుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆటో కార్మికుల ర్యాలీ, ధర్నాకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడారు. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఉచిత బస్సు పథకానికి ఎవరూ వ్యతిరేకం కాదని, కానీ స్త్రీ శక్తి, ఆటో




విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో నిరసన తెలుపుతున్న వందలాది మంది ఆటో కార్మికులు

కార్మికుల సంక్షేమ పథకాలను కలిపి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడా పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తున్న పాలకులు... ఆటో కార్మికులకు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. బడా కంపెనీల యాప్‌లు, గ్యాస్, ఇన్సూరెన్స్ రేట్ల పెంపు, పోలీసు, రవాణా శాఖల పెనాల్టీలతో ఆటో రంగం కుదేలైందన్నారు. కార్మిక శక్తిని విస్మరిస్తే ప్రభుత్వం అధోగతి పాలవుతుందని హెచ్చరించారు.


భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎ గఫూర్

సిపిఎం సీనియర్ నాయకులు జెఎన్ శేషయ్య మృతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్


శేషయ్య (ఫైల్)

కర్నూలు జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు, జిల్లా మాజీ కమిటీ సభ్యులు జెఎన్ శేషయ్య (72) మరణించారు. గుండెపోటుతో కర్నూలులోని కృష్ణానగర్‌లో తన స్వగృహంలో సోమవారం రాత్రి కన్నుమూశారు. ఆయనకు భార్య పుష్పావతి, కుమారులు రవికుమార్, కిషోర్, కుమార్తె కృష్ణవేణి ఉన్నారు. శేషయ్య భౌతికకాయానికి సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎంఎ.గఫూర్, మాజీ ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, కర్నూలు, నంద్యాల సిపిఎం జిల్లా కార్యదర్శులు డి.గౌస్‌దేశాయ్, టి.రమేష్‌కుమార్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు, నగర ప్రముఖులు నివాళులర్పించారు. భౌతికకాయంపై సిపిఎం జెండాను ఎంఎ గఫూర్ కప్పి షెల్యూట్ చేశారు. మంగళవారం ఆయన నివాసం నుంచి కల్లూరు స్మశాన వాటిక వరకు అంతిమయాత్ర కొనసాగింది. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. కల్లూరు ఎస్టేట్‌లోని సాగర్ గార్మెంట్స్‌లో శేషయ్య టైలర్‌గా పని చేస్తూ సిఐటియును ఏర్పాటు చేశారు. కల్లూరు ఉపసర్పంచ్‌గా ఎన్నికై గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. సీడ్ రైతుల కో-ఆర్డినేటర్‌గా, రైతు సంఘం నాయకుడిగా, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్‌గా, పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా పనిచేశారు. ప్రస్తుతం సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్‌గా పనిచేస్తూ, బాలోత్సవం-2025ను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారు.

రూ.91 వేల కోట్లు !

- పెరుగుతున్న అమరావతి అంచనాలు
- వాటితోపాటే అప్పుల్లోనూ పెరుగుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమరావతి రాజధాని నిర్మాణం విషయంలో అంచనాలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇటీవల సవరించిన లెక్కల ప్రకారం ఇప్పటి వరకూ అమోదించిన, చేపట్టవలసిన పనులకు సుమారు రూ.91 వేల కోట్లు ఖర్చవుతుందని లెక్కగట్టారు. ఈ మొత్తంతో అమరావతిలో 110 ప్రాజెక్టులు చేపట్టనున్నారు. వీటిల్లో చాలా వరకూ పరిపాలనా పరమైన అనుమతులు వచ్చినా ఇంకా కొన్నింటికి రావాల్సి ఉంది.ప్రస్తుత మాస్టర్‌ప్లానుకు అనుగుణంగా ప్రాజెక్టుల విలువలూ పెరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. గతంలో పేర్కొన్న మాస్టర్‌ప్లానులో ఉన్న రోడ్లకు కొన్ని చోట్ల ఇబ్బందులు లేకుండా నాలుగు చోట్ల ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించాలని నిర్ణయించారు. దీనిలోనూ ప్రభుత్వ కోర్ ఏరియా ఉండే ప్రాంతంలో రవాణా అడ్డంకులు లేకుండా నాలుగు,మూడు కారిడార్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. అవసరాన్ని బట్టి వీటి సంఖ్య పెరగొచ్చు. మొత్తం ప్రాజెక్టుల్లో రూ.50 వేల కోట్ల విలువైన 90 ప్రాజెక్టులకు టెండర్లకు ఆమోదం ఇచ్చారు. వీటిల్లోనూ రూ.49 వేల కోట్ల విలువైన 78 ప్రాజెక్టు పనులనూ అప్పగించేశారు. రాజధాని పరిధిలో గృహ నిర్మాణం, భవనాలు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వరద ముంపు, ల్యాండ్ పూలింగు స్కీము ప్లాట్ల అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు. వీటన్నిటికీ కలిపి 110 ప్రాజెక్టులుగా పనులు నిర్వహించనున్నారు. వీటిల్లోనూ సుమారు 36 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు పరిశీలనలో ఉన్నాయి. వాటికి డిపిఆర్‌లు కూడా సిద్ధం చేశారు. అయితే రాజధాని నిర్మాణానికి రూ.64 వేల కోట్ల వరకూ ఖర్చవుతుందని 2024లో ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన అనంతరం చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన 50వ అథారిటీ సమావేశంలో అంచనాలు 80 వేల కోట్లకు పెరిగాయనీ తెలిపారు. ఇప్పుడు మరలా రూ.91 వేల కోట్ల విలువైన పనులను ప్రతిపాదించారు. అమరావతిలో భవిష్యత్‌లో ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బంది అనేది లేకుండా ఉండేందుకు వీలుగా అవసరమైన చోట్ల ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. గతంలో జంక్షన్లు ప్రతిపాదించారని, వాటిని ఎలివేటెడ్ కారిడార్లుగా మారుస్తున్నామని తెలిపారు. దీంతోపాటు ఐకానిక్ టవర్‌కు కూడా డిఆపిఆర్ సిద్ధం చేశామని చెబుతున్నారు. అంతర్గతంగా నిర్మించే ఎలివేటెడ్ కారిడార్‌తోపాటు సీడ్ యాక్సెస్ రోడ్డును మణిపాల్ వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిలో కలిపేందుకు సీతానగరం నుండి మణిపాల్ వరకూ మరో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. ఇలా అంచనాలు పెరిగాయని స్పష్టం చేస్తున్నారు.

పెరుగుతున్న అప్పులు

అమరావతిలో పెరుగుతున్న అంచనాలతోపాటు అప్పులూ పెరుగుతున్నాయి. ఇప్పటి వరకూ ఖర్చు చేస్తున్న ప్రతిరూపాయి అప్పు రూపంలో తెచ్చిందే. ఎడిబి, వరల్డ్‌బ్యాంకు రూ.15 వేల కోట్లతోపాటు హడ్కో, బ్యాంకుల కన్సార్టియం వంటికి మరో రూ.15 వేల కోట్లు, ఇతర రూపాల్లో మరో రూ.7 వేల కోట్లు ఇలా మొత్తం అప్పు రూపంలోనే తీసుకువస్తున్నారు. అప్పుతీర్చే అంశంపైనా వరల్బ్‌బ్యాంకు ప్రాజెక్టు (పి507508)తో చేసుకున్న ఒప్పందంలోనూ అమరావతి నగరం నుండి వచ్చే ఆదాయంతో చెల్లిస్తామనీ అంగీకరించారు. అప్పటికే తీసుకున్న అప్పుకు ఖర్చు పెరుగుతుంటే ఇంకా కొత్త అప్పు చేయడం తప్ప మరొకటి ఉండదని పలువురు చెబుతున్నారు.

డిఎస్‌సికి ముందే అంతర్ జిల్లాల బదిలీలు

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంతర్ జిల్లాల బదిలీలు, పెండింగ్‌లో ఉన్న స్కూల్ అసిస్టెంట్ల ఉద్యోగోన్నతులు డిఎస్‌సి నియామకాల కంటే ముందు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై పలువురు ఉన్నతాధికారులను మంగళవారం కలిసి వినతిపత్రాలను అందజేశారు. దసరా సెలవులు ఈ నెల 22వ తేదీ నుంచి ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. పండగ 22 నుంచి ప్రారంభం అవుతున్నా, విద్యాశాఖ కేలండర్ ప్రకారం 24 నుంచి సెలవులు ఇచ్చారన్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పిఇటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌లతో భర్తీ చేయాలని, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయుల పండిట్ పిఇటి పోస్టులు అప్‌గ్రేడేషన్ ఫైల్‌కు ఆమోదం తెలపాలని ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శిని కోరారు. ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు అంతర్ జిల్లాల బదిలీలు నిర్వహించాలని ఆ శాఖ కార్యదర్శి, డైరెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న సిఆర్‌టిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులకు సంబంధించి కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలని పంచాయతీరాజ్‌శాఖ ఉప కార్యదర్శిని కలిసి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా జిల్లాల విభజన అనంతరం కొన్ని మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పిఎఫ్ సొమ్ము వారి ఖాతాల్లో జమకాని విషయాన్ని తెలిపారు. కారుణ్య నియామకాల ఫైలు పరిశీలనలో ఉందని, పిఎఫ్ నిధులకు సంబంధించి కమిషనర్ కార్యాలయం నుంచి వివరాలు తీసుకుంటామని ఉప కార్యదర్శి ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోపిమూర్తి దృష్టికి తీసుకొచ్చారు. వినతిపత్రాలు అందజేసిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

అమరావతిలో 'మెగా'కు రూ.713 కోట్ల ప్రాజెక్టు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిలో పరిధిలో రోడ్లు, డ్రెయిన్లు, వాటర్ సౌకర్యం, సీవరేజ్, యుటిలిటీ డక్ట్, పవర్, ఐసిటి, ప్లాంటేషన్, లేఅవుట్ల అభివృద్ధికి సంబంధించి రూ.713 కోట్ల పనులు మెగా కంపెనీకి కేటాయించారు. ఈ మేరకు మంగళవారం పట్టణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల రెండో తేదీన జరిగిన ఎపిసిఆర్‌డిఎ అథారిటీ 52వ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు అందులో పేర్కొన్నారు.

కృష్ణా నదిలో డీసిల్టింగ్‌పై మరో జిఓ


అమరావతి పనుల కోసం రాజధాని పరిధిలో కృష్ణానది ఇసుకను వాడుకునేందుకు వీలుగా మరో జిఓను జారీ చేశారు. గతంలో ఇసుక డీసిల్టింగ్ అని ప్రస్తావించిన అధికారులు అనంతరం ఇసుక అనే పదాన్ని తొలగించారు. ఇప్పుడు ప్రకాశం బ్యారేజీ ఎగువమునక భాగంలో వేర్వేరు రీచ్‌లలో డీసిల్టింగ్ అని మరో జిఓ విడుదల చేశారు. గతంలో విడుదల చేసిన జిఓలో వేర్వేరు రీచ్‌లు అనే ప్రస్తావన లేకపోవడంతో రెండోతేదీన జరిగిన అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిఓ ఇచ్చినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్ తెలిపారు.

బంగారం భగభగలు

- తులం బంగారం రూ.1.12 లక్షలు
- ఒకే రోజు రూ.5 వేలు పైకి
- రూపాయి పతనం ఎఫెక్ట్
- భౌగోళిక ఆందోళలు ఆజ్యం

బిజినెస్ డెస్క్: బంగారం ధరలు రాకెట్ కంటే వేగంగా దూసుకుపోతున్నాయి. తులం బంగారం రూ.1.10 దాటి మరింత పైకి పరుగులు పెడుతోంది. దీంతో అనేక పేద, సామాన్య కుటుంబాలు తమ ఆడబిడ్డ పెళ్లికి కనీసం పుస్తెలు కొనలేని దుస్థితి నెలకొంది. వచ్చే అక్టోబర్ నుంచి తెలుగు రాష్ట్రాలు సహా దేశంలో పెళ్ళిళ్ల సీజన్ ప్రారంభం కానుంది. అధిక బంగారం ధరలు ఆడపిల్లల తల్లిదండ్రులను బెంబెలెత్తిస్తున్నాయి. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ సమాచారం ప్రకారం.. మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర ఒక్క పూటలోనే రూ.5,080 ఎగిసి రూ,1,12,750కి చేరింది. దీనికి అదనంగా 3 శాతం జిఎస్‌టి చెల్లించాల్సి ఉంటుంది. భారతదేశ చరిత్రలోనే ఇది అత్యంత గరిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. ఇంతక్రితం సోమవారం రూ.1,07,670గా పలికింది. కిలో వెండిపై రూ.2,800 పెరిగి రూ.1,28,800కి చేరింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ అమాంతం పడిపోవడం, భౌగోళిక ఆందోళనలు బంగారం ధరకు ప్రధానంగా ఆజ్యం పోస్తున్నాయి.

అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ (28 గ్రాములు) బంగారం ధర ఆల్‌టైం రికార్డ్ 3,659.27 డాలర్లకు చేరింది. గత వారం అమెరికాలో బలహీనమైన లేబర్ మార్కెట్ గణంకాలు బంగారం ధర పెరుగుదలకు కారణమని ట్రేడర్లు పేర్కొంటున్నారు. మరోవైపు డాలర్‌తో భారత రూపాయి మారకం విలువ 88 ఎగువకు



ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు..

- డాలర్‌తో రూపాయి మారకం విలువ పతనం.
- ట్రంప్ టారిఫ్‌లు ఆర్థిక సంక్షోభాన్ని పెంచడం
- రష్యా, ఉక్రెయిన్ మధ్య ఆందోళనలు.
- ఇజ్రాయిల్, పాలస్తీన మధ్య యుద్ధం
- సెంట్రల్ బ్యాంక్‌లు భారీగా బంగారం కొనుగోళ్లు
- డాలర్ కంటే బంగారంపై పెట్టుబడులు పెరగడం
- ద్రవ్యోల్బణ భయాలతో పసిడికి పెరిగిన డిమాండ్

పడిపోవడంతో దిగుమతి పసిడి మరింత భారం కావడంతో ఇక్కడ ఎక్కువగా ధరలు పెరుగుతున్నాయి. ట్రంప్ టారిఫ్‌లు మొత్తం ప్రపంచ దేశాల్లో ఆర్థిక అనిశ్చితిని పెంచాయి. భౌగోళికంగా జరుగుతున్న పలు యుద్ధాలు, తీవ్ర ఆందోళనల నేపథ్యంలో పసిడిని సురక్షిత పెట్టుబడిగా పరిగణించడం ఈ లోహం ధరలకు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు.

మూడేళ్లలో అత్యల్ప అమ్మకాలు..

భారీగా పెరిగిన బంగారం ధరల వల్ల అమ్మకాలు తగ్గాయని అభరణాల వర్తకులు చెబుతున్నారు. రాఖీ పండగ నుంచి ఓణం వరకు బంగారం డిమాండ్‌లో 28 శాతం తగ్గి 50 టన్నులకు పరిమి తమయ్యిందని ఇండియా బులియన్ అండ్ జ్యూయలర్స్ అసోసియేషన్ (ఐబిజెఎ) వెల్లడించింది. గత మూడేళ్లలో అత్యంత తక్కువ అమ్మకాలు చోటు చేసుకున్నాయని తెలిపింది. కరోనా తర్వాత ప్రతీ ఏడాది బంగారం ధరల్లో 49 శాతం పెరుగుదల చోటు చేసుకుందని పేర్కొంది. ఈ ధరల పెరుగుదల వినియోగదారుల కొనుగోలు ఆశలను దెబ్బతీసిందని ఆ వర్గాలు తెలిపాయి. చాలా మంది ఆభరణాల కొనుగోలుకు దూరంగా ఉంటున్నారని.. కొనుగోలు చేసిన వారు కూడా తక్కువ స్వచ్ఛత లేదా క్యారెట్, తేలికైన బరువు గల వస్తువులను ఎంచుకుంటున్నారని అభరణాల వర్తకులు పేర్కొన్నారు.

ఏడాదిలోనే 70 శాతం ప్రియం..

దేశంలో 2000-2010 వరకు పసిడి ధరలు స్థిరంగా ఉన్నాయి. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభ సమయంలో 15-20 శాతం మాత్రమే పెరిగాయి. 2011లో ఒక్క సారిగా 43 శాతం ఎగిసింది.

2013-2015లో మళ్లీ తాత్కాలికంగా తగ్గుదల చోటు చేసుకుంది. తిరిగి 2020 కోవిడ్ సమయంలో 38.2 శాతం పెరిగింది. గడిచిన ఒక్క ఏడాదిలోనే 70 శాతం మేర పెరగడం తీవ్ర ఆందోళకరం. 2024-2025లో చోటు చేసుకున్న అంతర్జాతీయ అనిశ్చితి, ద్రవ్యోల్బణం పెరగడం, రూపాయి విలువ అమాంతం పడిపోవడం బంగారం ధరలను రాకెట్‌లా దూసుకుపోయేలా చేశాయి.

పరిశ్రమకు నష్టమే..!

భారతీయ కుటుంబ వివాహాల్లో బంగారం అత్యంత కీలకం. కానీ అధిక ధరల వల్ల కొనుగోలు భారం పెరగడంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అధిక ధరలు అభరణాల పరిశ్రమకు తీవ్ర నష్టాన్ని కలిగించనున్నాయి. డిమాండ్ తగ్గడం వల్ల జ్యూయలర్స్ అమ్మకాలు పడిపోతాయి. చిన్న జ్యూయలరీ దుకాణాలు, హస్తకళాకారులు తక్కువ అమ్మకాల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడం ద్వారా అధిక విలువకు దిగుమతి చేసుకోవడంతో దేశ వాణిజ్య లోటు పెరగనుంది. ఇది ఆర్థిక వ్యవస్థకు మరింత ప్రమాదం.

అరకొరగా ఎరువుల పంపిణీ

- శ్రీకాకుళం, ఏలూరు జిల్లాల్లో రైతుల నిరసన

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం, ఏలూరు జిల్లా

అరకొర యూరియా పంపిణీపై రైతుల నిరసనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పట్టణంలోని బెల్లుపడలో మంగళవారం పిఎసిఎస్‌కు 153 బస్తాల యూరియా రాగా, వాటి పంపిణీకి సంబంధించిన టోకెన్లను బెల్లుపడ సచివాలయం వద్ద అధికారులు అందజేశారు. యూరియా పంపిణీ విషయం తెలుసుకుని సచివాలయం వద్దకు చేరుకున్న రైతులకు టోకెన్లు అందుతాయో, లేదోనన్న గందరగోళ పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న పట్టణ ఎస్ఐ ముకుందరావు, తహశీల్దార్ వెంకటరావు, వ్యవసాయాధికారి అజయ్ కుమార్ సచివాలయం వద్దకు వచ్చి రైతులకు నచ్చజెప్పి టోకెన్లు పంపిణీ చేశారు. 89 మంది రైతులకు యూరియా అందించగా, మిగిలిన 51 మంది రైతులకు టోకెన్లు ఇచ్చి స్టాక్ వచ్చిన తర్వాత ఇస్తామని పంపించారు. తమకు యూరియా అందించాలని కోరుతూ ఏలూరు జిల్లా పోలవరం మండలం ప్రగడపల్లి గ్రామంలోని రైతులు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పోలవరం - కన్నాపురం రహదారిపై రాస్తారోకో చేశారు. విషయం తెలుసుకున్న పోలవరం ఎఒ కె.రాంబాబు అక్కడికి చేరుకుని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో, మంగళవారం రాత్రి వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా ప్రగడపల్లి చేరుకుని రైతులతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం నుంచి 50 టన్నుల యూరియా రప్పిస్తున్నారని రైతులకు అందజేస్తారని తెలిపారు. అనంతరం రాత్రి సమయంలో యూరియా బస్తాలు సొసైటీకి చేరుకోగా రైతులకు మంగళవారం రాత్రే అందజేశారు. సొసైటీ వద్ద పగటి వేళల్లో రైతులు ఇబ్బంది పడకుండా టెంట్లు, తాగునీటి సదుపాయం కల్పించాలని తహశీల్దార్ బి.సాయిరాజుకు సూచించారు.



తలపై ధాన్యం బస్తాలను పెట్టుకుని నిరసన తెలుపుతున్న నాయకులు

ధాన్యం కొనుగోలు కోసం చలో కలెక్టరేట్

నెల్లూరులో రైతుల ఆందోళన

ప్రజాశక్తి - నెల్లూరు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ 'హలో రైతన్న..చలో కలెక్టరేట్' పేరుతో సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నెల్లూరులో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయం నుంచి పూలే దంపతుల విగ్రహం సెంటర్ మీదుగా ఆత్మకూరు బస్టాండ్ వరకూ ప్రదర్శన సాగింది. ధాన్యం, యూరియా బస్తాలను తలపై పెట్టుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. నగరంలో 30 యాక్టు అమలులో ఉందని ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడే సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కూడా ధాన్యం కొనుగోలు చేయడం లేదని తెలిపారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్‌ను రైతులు కోరిన సందర్భంలో ధాన్యాన్ని మిల్లర్లకు అమ్ముకోవాలని జెసి చెప్పడం సిగ్గుచేటన్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులు పండించిన పంటను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ... పంటలకు అవసరమైన మేర యూరియాను అందించకపోవడంతో దిగుబడులు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో యూరియాను సరఫరా చేసి ఉంటే అధిక దిగుబడులు వచ్చేవన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గుర్నాథం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

సంపాదకీయం


ప్రపంచానికే ఆదర్శం

సర్వమానవ సంక్షేమమే లక్ష్యంగా సాగిపోతున్న కేరళ జనాభా సవాళ్లను ఎదుర్కోవడంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవడం ముదావహం. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్... అన్న మహాకవి గురజాడ మాటలను ఆచరణలో పెట్టేందుకు మార్క్సిస్టు యోధుడు ఇఎంఎస్ నంబూద్రిపాద్ మొదలు... అచ్యుతానందన్, పినరయి విజయన్ వరకూ... లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వాలు సాగించిన కృషి... నేడు కేరళ మోడల్‌గా ప్రశంసలందుకుంటోంది. ప్రపంచంలోనే అత్యధిక జనాభాతో... అందునా యువత అత్యధికంగా ఉండటం దేశ అభివృద్ధికి తోడ్పడేదే! ఈ అవకాశాన్ని మానవ సంక్షేమానికి, దేశ సౌభాగ్యానికి ఎలా వినియోగించవచ్చో కేరళ నిరూపిస్తోంది. అత్యధిక జనాభా కంటే విద్య, వైద్య నైపుణ్యాలున్న యువతే ఆస్తి అని చాటిచెప్పింది.

ప్రపంచంలోనే అతి తక్కువ శిశు మరణాలు నమోదులో... అత్యంత అభివృద్ధి చెందిన అమెరికాను అధిగమించడం కేరళ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. శాంపుల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్‌ఆర్‌ఎస్) నివేదిక ప్రకారం మనదేశంలో ప్రతి వెయ్యి శిశు జననాలకు... శిశు మరణాల రేటు (ఐఎంఆర్) 25గా ఉంది. ప్రపంచంలోనే అత్యాధునిక వైద్య సదుపాయాలున్న అమెరికాలో 5.6 శాతం శిశు మరణాలు నమోదవుతుంటే, కేరళలో ఐదు శాతమే నమోదవుతున్నాయి. నవజాత శిశువుల మరణాల రేటు (నియోనేటల్ మోర్టాలిటీ) దేశ సగటు 18 శాతం కాగా, కేరళలో 4 శాతం కంటే తక్కువ. రాష్ట్ర అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతూ, నిధుల విడుదలకు మోకాలడ్డుతున్న మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని సవాలు చేస్తూనే... ఈ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లోని కార్పొరేట్, ప్రైవేటు వైద్యరంగం అందించే సేవలను అధిగమించడం హర్షనీయం. దేశంలోనే అత్యధికంగా 37 శాతం శిశు మరణాలు బిజెపి పాలిత మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో నమోదయ్యాయి. మోడీ ప్రభుత్వం అత్యధిక నిధులు కట్టబెడుతున్నా... బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆరోగ్యం అథమంగానే ఉంటోంది.

నీతి ఆయోగ్ నివేదికల ప్రకారమే 2019- 20 నుంచి అన్ని ఆరోగ్య సూచీలలో కేరళ దేశంలో అగ్రస్థానంలో ఉంది. అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా లేదా అంతకంటే ఎక్కువగా ఉంది. కేరళ సగటు ఆయుర్దాయం 77 కాగా, ప్రపంచ సగటు 73.5. కేరళలో ప్రసవ సమయాలలో మరణాల రేటు లక్షకు 46 మాత్రమే. జాతీయ సగటు 97. 2018లో నిఫా వ్యాప్తిని 10 రోజుల్లోనే రాష్ట్రప్రభుత్వం నియంత్రించగలిగింది. కరోనాను నియంత్రించడంలో మోడీ ప్రభుత్వం మొదలు, బిజెపి పాలిత రాష్ట్రాలన్నీ చేతులెత్తేయగా, కేరళ ప్రభుత్వం, అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి శైలజ టీచర్ చేసిన అవిరళ కృషిని ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా అభినందించింది. 2021, 2022లో సంతానోత్పత్తి రేటు (టిఎఫ్‌ఆర్) దేశంలో 2 శాతంగా ఉండగా, 2023లో 1.9 శాతానికి తగ్గింది. జననాలు, మరణాలు ఒకదానికి ఒకటి సమతుల్యం చేసుకుంటే జనాభా స్థిరత్వం ఏర్పడుతుంది. ప్రస్తుతం యువ జనాభా అత్యధికంగా ఉన్న దేశాల్లో మనదేశం ముందుంది. ఆరోగ్యకరమైన, చదువుకున్న, నైపుణ్యం కలిగిన జనాభా నుంచే డెమోగ్రాఫిక్ డివిడెండ్ (జనాభా లాభం) లభిస్తుందని, యువజనాభా ఉత్పాదక శక్తిగా ఆవిర్భవిస్తుందని కేరళ మోడల్ నిరూపించింది. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాలు... భూపంపిణీ, అధునాతన విద్య, వైద్యరంగం, మానవాభివృద్ధి కోసం పడిన తపన నేడు సత్ఫలితాలనిస్తోంది. మహిళలు, పిల్లలపై కేంద్రీకరణ... ప్రజల సామర్థ్యాన్ని విపరీతంగా పెంచింది. ఇటీవల డిజిటల్ లిటరసీని సైతం సాధించి దేశానికి, ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచింది. ప్రజల కోసం అధికారాన్ని వెచ్చిస్తే, స్థానిక సంస్థలకు అధికారాలిస్తే సాకారమయ్యే అద్భుతాలను ఆవిష్కృతం చేసి, దేశానికే రోల్ మోడల్‌గా ఆవిర్భవించింది. విద్య, వైద్యరంగంలో అద్భుతాలతో 16 శాతంగా పెరిగిన వృద్ధ జనాభా సంక్షేమం కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్స్ కమిషన్, కేరళ రాష్ట్ర వృద్ధుల విధానం దేశానికి దిశానిర్దేశం చేసేవే. కేరళలాంటి రాష్ట్రాలకు అవసరమైన నిధులివ్వాల్సిన కేంద్రం... గవర్నర్లు, జిఎస్‌టి నిధులను తొక్కిపెట్టడం తదితర రూపాల్లో అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడటం క్షమార్హం కాదు. ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు, మతాల మధ్య, కులాల మధ్య కుంపట్లు పెట్టడం, మణిపూర్ మాదిరిగా మంటలు రేపడం దేశ సర్వతోముఖాభివృద్ధికి ఆటంకం. కేరళ మోడల్‌ను అనుసరించే విధానాలను రూపొందించడం, తగిన వనరులను వినియోగించడం దేశ సర్వతోముఖాభివృద్ధికి అత్యవసరం.

మంచి మాట



యజమాని నిశ్చలత్వాన్ని, నిలకడను కోరుకుంటాడు. పూర్తిగా ఒంటరిగా వుండాలనుకుంటాడు. కాని ఆందోళనకారుడు అలా ఎన్నటికీ కోరుకోడు. కార్మిక సమస్య వెనుక లెక్క కట్టలేనంత శత్రుత్వం దాగి వుంటుంది. కార్మిక ఆందోళనకారులు దీన్ని వెలికి తీసి నగ్నంగా ప్రదర్శించడానికి, ఎండగట్టడానికీ అంతిమంగా ప్రపంచంలో అది లేకుండా చేయడానికీ ప్రయత్నిస్తారు.

- యూజిన్ డెబ్స్,
అమెరికా సోషలిస్టు పార్టీ నాయకుడు.

విశ్లేషణ

సూక్ష్మ రుణాలు - నిలువు దోపిడీ

భర్త చేసిన అప్పు చెల్లించనందుకు కుప్పంలో 'శిరీష' అనే మహిళను నడిరోడ్డుపై ఈడ్చుకెళ్లి చెట్టుకు కట్టేసి చిత్రహింసలు పెట్టారు. నన్ను క్షమించు నేను భరించలేక పోతున్నా అంటూ అప్పుల వారి వేధింపులకు ఉరివేసుకుని 'కృష్ణ ప్రియ' చనిపోయింది. ఆమె తాడేపల్లిలోని నులకపేటలో ఓ పూజారి భార్య. కాల్‌మనీ కాటుకు బలయ్యింది. అప్పులు ఇచ్చిన వారి వేధింపులు భరించలేక రోజూ ఎక్కడో చోట మధ్యతరగతి కుటుంబాల వారు, యువకులు, కౌలు రైతులు, చిరు వ్యాపారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అనేక కేసులు నమోదు కూడా కావడం లేదు. ఈ నేపథ్యంలో ఐద్వా జులై 29న విజయ వాడలో మైక్రో సంస్థల ద్వారా, పొదుపు గ్రూపుల నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితుల బహిరంగ విచారణ నిర్వహిం చింది. దీనికి ముందు రాష్ట్రంలో మైక్రో ఫైనాన్స్ తీసుకున్న వారిపై సర్వే నిర్వహించింది.

సర్వే వివరాలు

9 జిల్లాల నుండి ఈ సర్వే జరిగింది. ఇందులో 77 కుటుంబాలకు పురుషులు యజమానులు కాగా, 50 కుటుంబాలు స్త్రీల యాజమాన్యంలో (38 శాతం) ఉన్నాయి. కుటుంబ నిర్వహణలో స్త్రీల బాధ్యత పెరగడం గమనించవచ్చు. కోవిడ్ ముందు 54 మంది (41 శాతం) మహిళలు పనిలో ఉండగా కోవిడ్ తదనంతరం 76 (61 శాతం) మంది పనులు చేస్తున్నారు. పనులకు వెళ్ళాల్సిన ఆవశ్యకత పెరిగింది. కానీ వారికి తగినంత పని లేదు. ఇందులో నెలకు రూ. 10000 కంటే తక్కువగా ఆదాయం వస్తున్న కుటుంబాలు 101. 9 మంది అంటే 7 శాతం కుటుంబాలలో ప్రత్యేక ప్రతిభావంతులు ఉన్నారు. కేవలం 4 కుటుంబాలకు మాత్రమే భూమి ఉంది. 75 కుటుంబాలకు (57 శాతం) మాత్రమే సొంత ఇల్లు వుంది. పట్టణ ప్రాంత కుటుంబాలకు చెందిన 80 మందిలో 46 మంది జాబ్ కార్డు కోరుతున్నారు. 67 మందికి మైక్రో సంస్థలే ప్రధాన ఆర్థిక వనరు. 57 మంది పొదుపు గ్రూపుల కారణంగా జాతీయ బ్యాంకులలో రుణాలు ఎక్కువగా తీసుకోగలిగారు. అయినా వీరు కూడా అవసరం మేరకు, జాతీయ బ్యాంకుల నిబంధనల కారణంగా (హామీ లేకుండా) రుణాలు పొందలేక వడ్డీ వ్యాపారులను, మైక్రో సంస్థలను ఆశ్రయిస్తున్నారు.



డి. రమాదేవి

ఇందులో 47 మంది లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకోగా 18 మంది రూ.2,50,000 లోపు, 35 మంది రూ. 2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. ఇందులో 56 శాతం మందికి ఎంత వడ్డీ చెల్లిస్తున్నారో తెలియదు.

ఏ అవసరాల నిమిత్తం ఈ రుణాలు?

37 మంది పిల్లల చదువుల కోసం, 25 మంది ఇంటి నిర్మాణం, మరమ్మతుల కోసం, 23 మంది గత అప్పుల చెల్లింపుల కోసం, 15 మంది వైద్యం కోసం అప్పులు చేశారు. మరొక షార్ట్ సర్వే ద్వారా 78 మంది అప్పుల వివరాలు కూడా సేకరించడం జరిగింది. ఇందులో 68 మంది డ్వాక్రా సభ్యులుగా ఉన్నారు. వీరిలో కుటుంబ ఖర్చుల నిమిత్తం 36, మంది ఇంటి నిర్మాణం కోసం 32, వైద్యం కోసం 21, పిల్లల చదువుల నిమిత్తం 19, వస్తువుల కొనుగోలు కోసం 5, కుటుంబ వేడుకలు కోసం ఇద్దరు అప్పులు చేశారు. ఒకటికి మించిన అవసరాల కోసం అప్పు చేసిన వారు కూడా ఉన్నారు. మైక్రో రుణాల చట్టం ప్రకారం ఏ విధమైన హామీ తీసుకోకూడదు. కానీ 73 మంది మహిళలు ఇంటి స్థలం (అసైన్డ్ కూడా), ఇల్లు, బంగారం ఇతర విలువైన వస్తువులు వాటితో పాటు రేషన్ కార్డు, ఆధార్, ఓటరు కార్డు వంటివి హామీగా ఇచ్చారు. ఆ తర్వాతే రుణాలు ఇచ్చారు. చట్ట ప్రకారం వారికి వచ్చే ఆదాయంలో సగం వరకు మాత్రమే అప్పు ఇవ్వాలి. వారు చెల్లించవలసిన వడ్డీ కూడా నెల ఆదాయంలో సగం మాత్రమే ఉండాలి. కానీ ఏ నిబంధనా పాటించడం లేదు.



సరళీకరణ విధానాలు ఈ అప్పులు పెరగడానికి ప్రధాన కారణంగా సర్వేలో వెల్లడైంది. ఇంటి నిర్మాణానికి 6 లక్షల రూపాయలు ఖర్చవుతుంది కానీ ప్రభుత్వం ఇచ్చేది రూ.2 లక్షలకు మించదు. 37 మంది మహిళలు పిల్లల చదువుల కోసం రుణాలు తీసుకున్నారు. ఉచిత విద్య, నాణ్యమైన విద్య కనుమరుగయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాదు. ఇంటర్ విద్య నుండి ప్రభుత్వ కాలేజీలు అందుబాటులో లేవు. 15 మంది వైద్యం కోసం రుణాలు తీసుకున్నారు. వైద్య ఖర్చులు పెరగడం వల్ల అప్పులు చేయవలసిన స్థితికి నెట్టబడుతున్నారు. ధరల పెరుగుదల, ఉపాధి లేకపోవడం కారణంగా కుటుంబంలో రోజువారీ ఖర్చులకు కూడా అప్పులు చేయవలసి వస్తున్నది. కనీస అవసరాలు తీర్చలేని ప్రభుత్వ విధానాలే ప్రజల అప్పులకు కారణమని ఈ సర్వే వివరాలు చాలా స్పష్టంగా తెలియచేస్తున్నాయి.

2024 సెప్టెంబర్‌లో నాబార్డ్ ప్రకటించిన గ్రామీణ సర్వే నివేదిక ప్రకారం 40 శాతం ప్రజలకు రుణ భారం పెరిగింది. పొదుపు రేటు 2022లో 7 శాతం ఉండగా 2024 నాటికి 5 శాతానికి తగ్గింది.

2023 ఫిబ్రవరిలో ఎస్.కె.ఎస్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎ.పి కేసులో హైకోర్టు తీర్పు ఇస్తూ ఆర్బీఐ దగ్గర నమోదైన సంస్థలు ఏపీ చట్టం పరిధిలోకి రావని తీర్పు ఇచ్చింది. దీంతో తిరిగి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడిగా 2010 మాదిరిగా అప్పులు, వడ్డీల వేధింపులు పెరిగాయి. ఇది ప్రజలను పీడిస్తున్న ముఖ్యమైన ఆర్థిక, సామాజిక సమస్యగా మారింది.

సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ళ గ్రామం నుంచి వచ్చిన ఒక మహిళ మాట్లాడుతూ ట్రాక్టర్ రుణం తీసుకున్న తమ కుటుంబం అనారోగ్యానికి గురై ఏ రకంగా దిక్కు లేని స్థితికి నెట్టబడిందో తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో 40 మంది చదవలేని వారు. విద్య లేని కారణంగా వారు రకరకాలుగా మోసపోతున్నారు. సరళీకరణ విధానాలు ఈ అప్పులు పెరగడానికి ప్రధాన కారణంగా సర్వేలో వెల్లడైంది. ఇంటి నిర్మాణానికి 6 లక్షల రూపాయలు ఖర్చవుతుంది కానీ ప్రభుత్వం ఇచ్చేది రూ.2 లక్షలకు మించదు. 37 మంది మహిళలు పిల్లల చదువుల కోసం రుణాలు తీసుకున్నారు. ఉచిత విద్య, నాణ్యమైన విద్య కనుమరుగయ్యాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ రాదు. ఇంటర్ విద్య నుండి ప్రభుత్వ కాలేజీలు అందుబాటులో లేవు. 15 మంది వైద్యం కోసం రుణాలు తీసుకున్నారు. వైద్య ఖర్చులు పెరగడం వల్ల అప్పులు చేయవలసిన స్థితికి నెట్టబడుతున్నారు. ధరల పెరుగుదల, ఉపాధి లేకపోవడం కారణంగా కుటుంబంలో రోజువారీ ఖర్చులకు కూడా అప్పులు చేయవలసి వస్తున్నది. కనీస అవసరాలు తీర్చలేని ప్రభుత్వ విధానాలే ప్రజల అప్పులకు కారణమని ఈ సర్వే వివరాలు చాలా స్పష్టంగా తెలియచేస్తున్నాయి. ఇది తీవ్రమైన సామాజిక, ఆర్థిక అభద్రతకు కారణమవుతున్నది.

అయితే అప్పులు తీర్చలేక జరుగుతున్న ఆత్మహత్యలను వ్యక్తిగతమైనవిగా చూస్తున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ అప్పులు చేయడం సహజమైన విషయమే అన్నట్లు ప్రచారం చేస్తున్నది. నేటి భారత సమాజం శ్రమ దోపిడితో పాటుగా వడ్డీల రూపంలో కూడా పేదల మూలుగలు పీల్చుతున్నది. అవసరం ప్రజలదన్నట్లు చిత్రీకరిస్తున్నది. అప్పు అవసరంగా మారింది. అప్పు ఇచ్చేవారు చట్టానికి వ్యతిరేకంగా అదనపు వడ్డీలు వసూలు చేయడాన్ని, వేధించడాన్ని, అప్పుల ఊబిలోకి దించడాన్ని కూడా సహజంగా చూసేలా తయారైంది.

పైగా ప్రజలను జాయింట్ గ్రూపులుగా ఏర్పాటు చేసి ఒకరు అప్పు చెల్లించ లేని స్థితి వస్తే ఇరుగు పొరుగు వారి చేతనే ఒత్తిడి చేయిస్తారు. అప్పుల పాలవుతున్న కుటుంబాలకు ఏ రకమైన మద్దతు లేని స్థితికి నెట్టబడుతున్నారు. ఎవరు మాత్రం ఏం చేస్తారు? అప్పు చేశాను కాబట్టి ఏదో ఒక విధంగా అప్పు తీర్చాల్సిందే అన్నంతగా లోబడిపోయే పరిస్థితులు సమాజంలో పెరిగాయి. దోపిడీని వ్యతిరేకించి ప్రజల పట్ల సానుభూతితో ఉండే వారు కూడా పెట్టుబడిదారీ వ్యవస్థ మాయాజాలంలో పడిపోతారు. ఆ మాత్రం అప్పు ఇస్తున్నారంటూ దోపిడీదారుల పక్షం అవుతారు. ఇక పోలీసు, ప్రభుత్వ అధికారులు కూడా వారి పక్షమే. వడ్డీ వ్యాపార నిరోధ చట్టాలు నిర్వీర్యమవుతాయి. కోర్టులు కూడా వ్యాపారుల వైపే!

చావులు తప్ప మార్గం లేదా?

మైక్రోఫైనాన్స్ బాధితుల ఆత్మహత్యలు పెరగడంతో 2011లో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మైక్రో ఫైనాన్స్ చట్టం చేయాల్సి వచ్చింది. దాంతో అదనపు వడ్డీల దోపిడీ నుండి తాత్కాలికంగా ఉపశమనం పొందారు. ఇటీవల తమిళనాడులో ప్రజాసంఘాల, ఐద్వా తదితర సంఘాల ఆందోళన తదనంతరం 2025 ఏప్రిల్‌లో మైక్రోఫైనాన్స్ చట్టం చేశారు.

వ్యక్తులుగా ఈ సమస్య పరిష్కారం చేసుకోవడం సాధ్యం కాదు. సామూహికంగా కదలాలి. ప్రజల కోసం పని చేసే అన్ని సంస్థలు వడ్డీ దోపిడీని అరికట్టేందుకు కదలాలి. బతకడం కోసం అప్పులు చేయాల్సి వస్తున్న ప్రభుత్వ విధానాలను నిలదీయాలి.

ఈ నేపథ్యంలో ఐద్వా రాష్ట్ర కమిటీ బాధిత మహిళలతో నిర్వహించిన ప్రజా విచారణ ఓ చిరు ప్రయత్నం. ఈ విచారణ ప్రభుత్వ బాధ్యతను ఎత్తిచూపింది. రుణ సంస్థల నియంత్రణ కీలకమని ఏకోన్ముఖంగా తీర్పు ప్రకటించారు. వేధింపులకు గురిచేస్తున్న కంపెనీలపై కేసులను నమోదు చేయాలి. చేయించాలి. అప్పులను రద్దు చేయాలి. అప్పులు అవసరం లేకుండా కుటుంబ నిర్వహణకు ప్రభుత్వం విద్యా, వైద్యం, ఇంటి నిర్మాణం లాంటి కనీస సదుపాయాలకు బాధ్యత వహించాలి. వడ్డీ లేని రుణాలు, సులభ వాయిదాలలో చెల్లించే విధంగా రుణ సదుపాయం ప్రభుత్వ బ్యాంకుల ద్వారా కల్పించాలి.

ఈ బహిరంగ విచారణలో 108 మంది 15 జిల్లాల నుండి పాల్గొన్నారు. ప్రతి జిల్లా నుండి బాధితులు ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ విషయాలన్నిటినీ సాయంత్రం వరకు న్యాయ నిపుణుల బృందం ఆలకించింది. ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకోవాలని సూచించింది. 1.టెక్నాలజీని ఉపయోగించుకుని పొదుపు గ్రూపుల సభ్యులకు జాప్యం లేకుండా లోన్ మంజూరు చేయాలి. అప్పును వారసులకు బదిలీ చేయరాదు. 2. కట్టిన పొదుపుల నుంచి అంతర్గత రుణాలు ఇవ్వాలి. ఫలితంగా పొదుపు గ్రూపుల సభ్యులు తగిన వడ్డీని రాబట్టుకోగలిగే అవకాశం ఉంటుంది. 3.పొదుపు గ్రూపుల్లో సభ్యులు విరమించుకోవాలనుకున్నా, చేర్చుకోవాలనుకున్నా తీసివేయాలన్నా నిబంధనలు సరళంగా ఉండాలి. 4. యాక్సిడెంట్ జరిగినప్పుడు బీమా సదుపాయం ఉంది. అనారోగ్యం పాలైనప్పుడు కూడా బీమా సదుపాయం ఉండాలి. 5.గేదెలు, కోళ్లు, వ్యాపారం పేరుతో కాక కుటుంబ అవసరాలకు లోన్ మంజూరు కావాలి. రెండు అప్పులకు మించి ఇవ్వటం సరికాదు. 6. వడ్డీ వ్యాపారులు, మైక్రో సంస్థలు జిల్లా అధికారుల దగ్గర ఖచ్చితంగా నమోదు కావాలి. రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణతో పని చేయాలి. 7.వడ్డీ వ్యాపారుల అధిక వడ్డీలు, వేధింపులపై కఠిన చర్యలుండాలి. 8. రూరల్ బ్యాంకులు తక్కువ వడ్డీ వసూలు చేయాలి. 9.లోన్ యాప్ లను నియంత్రించాలి. 10. లోన్ ఇన్సూరెన్స్ వసూలు చేయడం కాక ప్రభుత్వమే పే చేయాలి. 11. తక్కువ వడ్డీ, జీరో వడ్డీ, సబ్సిడీ రుణాల కోసం బడ్జెట్ కేటాయింపులు ఉండాలి. 12. ఎంత వడ్డీ వసూలు చేస్తున్నారనేది ప్రైవేట్ బ్యాంకుల దగ్గర బోర్డులు వేసి తెలియచేయాలి. 13. అక్రమ వ్యాపారం, అధిక వడ్డీలు, కాల్ మనీ తదితరాలపై పోలీసులు కేసు నమోదు చేయాలి. 14. ఎస్సీ, ఎస్టీలలో కూలీ, కౌలు మీద ఆధారపడే కుటుంబాల్లో పొదుపు గ్రూపులు, పొదుపులు, లోన్‌లు కట్టడం చాలా సమస్యగా ఉంది. ఇప్పటికే ఉన్న నిబంధనలు అమలు చేయాలి. 2011 చట్టాన్ని సవరించాలి. అక్రమాలకు పాల్పడే కంపెనీలు, వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలుండాలి. కట్టలేని అప్పులపై మారిటోరియం ప్రకటించాలి.

ఈ అప్పులకు మూలమైన సరళీకరణ విధానాలు, అప్పుల భారంపై కార్మికవర్గం, కష్టజీవులు ఐక్య పోరాటాలు సాగించాలి. అప్పుడే వడ్డీ దోపిడీ నుంచి విముక్తి లభిస్తుంది. ఆత్మహత్యలను నివారించగలం.

/ వ్యాసకర్త ఐద్వా రాష్ట్ర కార్యదర్శి /


వ్యాఖ్య

జిఎస్‌టి తగ్గింపు - మోడీ ఘనత!

ఆగస్టు 15న ఎర్రకోట నుండి ప్రధాని ప్రకటించిన జిఎస్‌టి బొనాంజాకు అధికారికంగా సెప్టెంబర్ 3న జిఎస్‌టి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆ వివరాలను అధికారికంగా వెల్లడించారు. దీని ప్రకారం జీవిత బీమా, ఆరోగ్య బీమాపై జిఎస్‌టి పూర్తిగా రద్దు చేశారు. మూడు రకాల ప్రాణ రక్షక మందులు, క్యాన్సర్ లాంటి అరుదైన వ్యాధులకు వాడే మరో మూడు రకాల మందులపై కూడా జిఎస్‌టి పూర్తిగా రద్దు చేశారు. వీటితోపాటు వైద్య రంగంలో గతంలో 18 శాతం, 12 శాతం స్లాబులో ఉన్న అత్యధిక మందులు, వైద్య పరికరాలు 5 శాతం స్లాబ్ లోకి వచ్చాయి. ఆహార రంగంలో రోజువారీ వాడే పాలు, పాల పదార్థాలతో సహా చాలా వస్తువులు 5 శాతం స్లాబ్ లోకి వచ్చాయి. వ్యవసాయ రంగంలో రోజువారీ వాడే ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పనిముట్లపై కూడా జిఎస్‌టి 18 శాతం, 12 శాతం స్లాబ్ నుండి 5 శాతం స్లాబ్‌లోకి తగ్గింది.

మోడీ ఖాతాలో వేసే ప్రయత్నాలు

జిఎస్‌టి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి ప్రధాని మోడీ చాలా ఆందోళన చెందుతున్నట్లు, చాలా రోజుల పాటు మదనపడి, అనేకమందితో సంప్రదింపులు జరుపుతున్నట్లు, వీటన్నిటిని అనంతరం ప్రధాని తీసుకున్న సాహసోపేత నిర్ణయమే ఈ జిఎస్‌టి సంస్కరణలని నిర్మలా సీతారామన్ చెప్పారు.



బి. వెంకట్రావు

మోడీ దేశ ప్రజల పట్ల దైవమని, వారి బాధలు చూడలేక జిఎస్‌టి తగ్గింపు నిర్ణయం తీసుకున్న దయామయుడని కేంద్ర మంత్రులు, బిజెపి నాయకులు అంటున్నారు. భాగస్వామ్య పార్టీలైన టిడిపి, జనసేనలైతే మోడీ దార్శనికత, పరిపాలనా దక్షతకు నిదర్శనం ఈ జిఎస్‌టి మార్పులని ఆకాశానికి ఎత్తేస్తున్నారు. మోడీ అనుకూల మీడియా అయితే ఇక చెప్పే పనే లేదు. మోడీ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో టాక్సుల దోపిడీ దొంగల దోపిడీగా ఉండేదని, దాని నుండి తాను ప్రజలను కాపాడానని పచ్చి అబద్ధాలు మాట్లాడడం ఈ ప్రక్రియ అంతటికీ పరాకాష్ట. దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి పిలుపునివ్వడంతో ఈ తతంగం అంతా ఎందుకు జరుగుతున్నదో అర్థమైపోయింది.


మోడీ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి 'ఒకే దేశం ఒకే పన్ను'ను మంత్రంలా జపిస్తూ వచ్చారు. అదొక్కటే ప్రజల కష్టాలకు మందు అన్నట్లు ప్రచారం చేసి 2017లో జిఎస్‌టి చట్టం చేసి అమలులోకి తెచ్చారు. అలా చేసిన చట్టం ద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయం రూ.7 లక్షల కోట్లయితే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిఎస్‌టి ఆదాయం రూ.22 లక్షల కోట్లు. అంటే ఎనిమిది సంవత్సరాల్లో మూడు రెట్లు పెరిగింది. నూతన ఆర్థిక విధానాలను తనకు అనుకూలంగా మార్చుకున్న మోడీ సర్కారు ప్రజల సంపదను టాక్సుల పేరుతో ఏ స్థాయిలో దోచుకున్నదనడానికి ఈ లెక్కలే నిదర్శనం. ఇదీ బిజెపికి ప్రజలపై వున్న ప్రేమ!

భారతదేశంలో పన్నులు-నూతన ఆర్థిక విధానాల పాత్ర

మోడీ మాటలు చూస్తే ఇప్పుడున్న పన్నుల విధానం రూపకల్పన, అమలు కాంగ్రెస్ చేసిందని...దాని నుండి ప్రజలకు విముక్తి కలిగించిన మహానుభావుడినన్న అర్థం వచ్చే విధంగా ఉన్నాయి. అందుకే భారతదేశంలో పన్నుల వ్యవస్థ గురించి ఒకసారి పరిశీలించాలి. 1991లో నూతన ఆర్థిక విధానాలు మొదలయ్యాయి. ఆ తర్వాతనే దేశంలో ప్రజలపై టాక్సులు రూపంలో దాడి ప్రారంభమైంది. 1994 నుండి 2004 మధ్య టాక్సులు చాలా పరిమితమైన వస్తువులపైనే ఉండేవి. సేవలపై టాక్సులు వుండేవి కాదు. ఆహార పదార్థాలు, వ్యవసాయ, ఆరోగ్య సంబంధ వస్తువులపై టాక్సులు లేవు. ఆరోగ్య బీమా వ్యక్తిగత బీమాపై కూడా 2004 వరకు టాక్స్ లేదు. 2004 సార్వత్రిక ఎన్నికలకు ముందు బిజెపి ప్రభుత్వం సర్వీస్ టాక్స్ విధానంలో అనేక మార్పులు తెచ్చింది. ఇన్సూరెన్స్‌పై టాక్స్ బిజెపి పాలకుల పుణ్యమేనన్న విషయం ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేయాలి. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి మోడీ "ఒకే దేశం ఒకే పన్ను"ను మంత్రంలా జపిస్తూ వచ్చారు. అదొక్కటే ప్రజల కష్టాలకు మందు అన్నట్లు ప్రచారం చేసి 2017లో జిఎస్‌టి చట్టం చేసి అమలులోకి తెచ్చారు. అలా చేసిన చట్టం ద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయం రూ.7 లక్షల కోట్లయితే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిఎస్‌టి ఆదాయం రూ.22 లక్షల కోట్లు. అంటే ఎనిమిది సంవత్సరాల్లో మూడు రెట్లు పెరిగింది. నూతన ఆర్థిక విధానాలను తనకు అనుకూలంగా మార్చుకున్న మోడీ సర్కారు ప్రజల సంపదను టాక్సుల పేరుతో ఏ స్థాయిలో దోచుకున్నదనడానికి ఈ లెక్కలే నిదర్శనం. ఇదీ బిజెపి కి ప్రజలపై వున్న ప్రేమ!

టాక్సుల దోపిడిపై మొదటి నుండీ ప్రతిఘటన

2004లో ఇన్సూరెన్స్ పాలసీలపై వేసిన సర్వీస్ టాక్స్ రద్దు చేయాలని, దానివల్ల ఇన్సూరెన్స్ తీసుకోవాలనుకున్న పాలసీదారులు వెనక్కి తగ్గే అవకాశం ఉందని, తక్షణమే దానిని రద్దు చేయాలని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎ.ఐ.ఐ.ఇ.ఎ) 2005 లోనే 35 లక్షల సంతకాలు సేకరించి పార్లమెంటు సభ్యులకు వినతి పత్రాలు సమర్పించింది. అదేవిధంగా 2007 నుండి ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఎఓఐ) జిఎస్‌టి రద్దు కోసం పోరాటం చేస్తున్నది. ఈ రెండు సంఘాలు కలిసి 2023-24లో దాదాపు 700 మంది పార్లమెంటు సభ్యులకు వినతి పత్రాలు సమర్పించాయి. ఫలితంగా బిజెపి అగ్ర నేతల్లో ఒకరైన నితిన్ గడ్కరీ నేరుగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. 14 మంది ఎంపీలు లోక్‌సభ, రాజ్యసభలో ఇన్సూరెన్స్‌పై జిఎస్‌టి వసూలు చేసే బిజెపి విధానాలను విమర్శించడం పెద్ద చర్చనీయాంశమైంది. అదేవిధంగా అత్యవసర, నిత్యావసర మందుల ధరలు తగ్గించాలని యఫ్.యం.ఆర్.ఎ.ఐ, ప్రజారోగ్య వేదిక గత 20 సంవత్సరాల నుండి అనేక ఉద్యమాలు నిర్వహించాయి. 650 మంది రైతులు ఆత్మ బలిదానం చేసి మరీ ఒక సంవత్సరం పాటు విరోచితంగా సాగించిన చారిత్రక పోరాట ఫలితమే వ్యవసాయ పనిముట్లపై జిఎస్‌టి తగ్గింపు. అలాగే పాలు, పాల పదార్థాలు, పెన్నులు, పెన్సిళ్లపై వేసిన జిఎస్‌టి కి



నిరసనగా మోడీ, నిర్మలా సీతారామన్ లపై మధ్యతరగతి ప్రజానీకం సోషల్ మీడియాలో తీవ్ర నిరసన తెలిపిన కారణంగా ప్రజా వ్యతిరేకత ప్రభుత్వానికి అర్థమైంది. టాక్స్ ద్వారా ఎక్కువ లబ్ధి పొందిన రంగాలు పోరాటాలలో ముందున్న రంగాలేనని మనం గమనించాలి.

ఇప్పుడే ఎందుకంటే...

మోడీ మూడవసారి గెలిచిన తర్వాత జరిగిన రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఎన్నికలను ఎలాగోలా గట్టెక్కిన బిజెపికి బీహార్ ఎన్నికలు ఇప్పుడు చాలా కీలకం. బీహార్‌లో గెలుపుకి ఒకవైపు ఓట్ చోరీ ఆరోపణలు గండి కొడితే, ఆపరేషన్ సిందూర్ ద్వారా పూర్తి క్రెడిట్ కొట్టేయాలన్న ఆశలకు ట్రంప్ మరోవైపు గండి కొట్టాడు. దీంతో 2004 పార్లమెంట్ ఎన్నికల్లో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం లేక టిడిపి, జెడియు లపై ఆధారపడిన పరిస్థితి నుండి బయటపడటానికి మోడీకి ఇప్పుడు ఒక వజ్రాయుధం కావాలి. అందుకే జిఎస్‌టి సంస్కరణలతో అన్ని వర్గాలను, ప్రధానంగా మధ్యతరగతిని ఆకట్టుకునేందుకు ఈ జిఎస్‌టి సంస్కరణలను తెర మీదకు తెచ్చారు.

ఐక్యంగా...

మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధానంగా రెండు వాదనలు ముందుకు వచ్చాయి. 1. సంఘాలతో ఏమీ సాధించ లేము. 2. పోరాడే బదులుగా ప్రభుత్వంతో రాజీ పడటమే మేలు.

ఈ వాదనలను కొట్టి పడేస్తూ వివిధ సంఘాలు దీర్ఘకాలంగా ఓపికతో నిర్వహించిన పోరాటాల ఫలితం ఈరోజు జిఎస్‌టి సంస్కరణల రూపంలో మన కళ్ళ ముందు కనబడుతున్నది. కనుక సమస్యలను ఎదుర్కొంటున్న విశాల ప్రజానీకం, సంఘాలు కలిసి విశాల పోరాటాలు సాగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

/ వ్యాసకర్త ఎల్.ఐ.సి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఎఓఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు/

కవిత్వం

నిజం

నిజాలు
నిప్పు కణికలు
అబద్ధాల నివురుతో కప్పాలని
నువ్వెంత చూసినా
అంతం కాదు.
దాని జ్వలన గుణం
అసత్యాల అంతు చూడటమే...
వాస్తవాల మీద ఎవరు
ఎన్ని రకాల
మాయ తెరలు పరిచినా
వాటి మూలాలను
తొలుచుకుంటూ నిజాలు
నిప్పు రవ్వలై...!
ఎగసి పడుతూనే వుంటాయి.
చరిత్ర గతిని ఏమార్చవచ్చని
ప్రకృతి సూత్రాలను వక్రమార్గం
పట్టించొచ్చని భ్రమ పడతావు ...!
నువ్వనగా...! ఎంత...?
పిపీలికమంత.
మరి ప్రకృతి అలా కాదే...!
అండపిండ బ్రహ్మాండాలను
సృజించిన సృష్టికర్త అది...
నువ్వు నమ్మూ నమ్మకపో...!
ప్రకృతి నిజం,
పరిణామం నిజం.
నిన్ను మించిన ఘనులెందరో...
ప్రకృతి పదఘట్టనల కింద
నలిగిపోయిన వారే...!
నువ్వెంత...!
నీ అబద్ధాల బతుకెంత...!
నిజం నిప్పు లాంటిది.
గుప్పిట బంధించాలని చూస్తే...
నిలువునా దహించివేయడం ఖాయం.


- వి.రాజగోపాల్,
విజయనగరం, సెల్ : 9133084262

నార్వే ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘనవిజయం

● **జతకలిసిన వామపక్షాలు**



ఓస్లో : నార్వేలో జరిగిన ఎన్నికల్లో అధికార లేబర్ పార్టీ విజయం సాధించింది. సెప్టెంబర్ 8వ తేదీన పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. దీనిలో అధికార లేబర్ పార్టీ, నాలుగు వామపక్ష పార్టీలు కలిసి పోటీ చేయగా లేబర్ పార్టీ 28.2 శాతం ఓట్లు, 57 పార్లమెంట్ సీట్లను, నాలుగు వామపక్ష పార్టీలు 21.1 శాతం ఓట్లు, 27 పార్లమెంట్ సీట్లను గెలుచుకున్నాయి. నార్వే పార్లమెంట్‌లో మొత్తం 169 సీట్లు ఉన్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు 85 సీట్లు అవసరంకాగా అధికార కూటమికి 87 సీట్లు వచ్చాయి. అయితే వామపక్షాలపై ఆధారపడి లేబర్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. మరోవైపు వలస వ్యతిరేక ప్రోగ్రెస్ పార్టీ 23.9 శాతం ఓట్లతో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. కన్జర్వేటివ్ పార్టీ 14.6 శాతం ఓట్లతో మూడవ స్థానానికి దిగజారింది. కూటమికి గత ఎన్నికల కంటే సీట్లు, ఓట్లు తగ్గాయి. నాలుగు మిలియన్ల మంది నార్వేలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో కంటే ఈ ఎన్నికల్లో అత్యధికంగా 78.9% ఓట్లు నమోదుకావడం గమనార్హం. ఎన్నికల ఫలితాల అనంతరం నార్వే ప్రధాని, లేబర్ పార్టీ నాయకుడు జోనస్ గహర్ స్టోయర్ మాట్లాడుతూ యూరప్‌లో మితవాద శక్తులు పెరుగుతున్న ఎన్నికల్లో సోషల్ డెమొక్రటిక్ పార్టీలు గెలుపు సాధ్యమేనని ఈ ఎన్నికలు నిరూపించాయన్నారు. ఎన్నికల ప్రచారంలో లేబర్ పార్టీ, వామపక్ష పార్టీలు అనవసర విషయాలను కాకుండా ప్రజ అవసరాలను ప్రస్తావించారు. ఆరోగ్య సంరక్షణ, సెలవు రోజులతో పాటు అదనపు సమయం పనిచేసేవారికి వేతనాలు పెంచడం, సామాజిక సంక్షేమం, ప్రజా సేవలను విస్తరించడం, ప్రభుత్వ రంగంలో ఇంధన సంస్థను నెలకొల్పి ఉద్యోగాలను కల్పించడం, ముఖ్యంగా సంపన్నులపై పన్నులు విధించడం వంటి చర్యలతో నార్వేజియన్లు స్టోయర్ ప్రభుత్వాన్ని విశ్వసించారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



అధిక పని గంటలపై పోరాటం...

● **13 గంటల పని దినంబిల్లుకు వ్యతిరేకంగా గ్రీస్ కార్మిక సంఘాల ఆందోళన**

ఏథెన్స్ : గ్రీస్ రాజధాని ఏథెన్స్‌లో కార్మికులు కదంతొక్కారు. 13 గంటల పనిదినం బిల్లును వ్యతిరేకిస్తూ నగరంలోని సింటగ్మా స్క్వేర్‌లో వేలాది కార్మికులు, ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. మేము మనుషులం, యంత్రాలం కాదంటూ నినదించారు. ఆల్ వర్కర్స్ మిలిటెంట్ ఫ్రంట్ (పిఎఎంఇ) పిలుపు మేరకు సోమవారం కార్మికులు సామూహిక సెలవులు తీసుకుని నిరసనల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం కార్మిక వ్యతిరేక బిల్లును ఉపసంహరించు కోవాలని లేని పక్షంలో ఈ నెల చివరిలో దేశ వ్యాప్త సమ్మెకు సిద్ధమని ప్రకటించారు. అయితే ఈ చట్టం ద్వారా కార్మికులు మెరుగైన వేతనాలు పొందుతారని, ప్రస్తుతం దేశం కార్మికుల కొరతను ఎదుర్కొంటుందని, ఆర్థిక స్థిరత్వం కోసం, టూరిజం అభివృద్ధికి ఈ సంస్కరణలు అనివార్యమని కార్మిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి నికోస్ మిలాపిడిస్ తెలిపారు. మరోవైపు కార్మిక సంఘాలు గ్రీస్ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టంతో కార్మికులు తమ హక్కులు కోల్పోతారని, బేరసారాల శక్తి లేకుండా పోతుందని, క్రమశిక్షణ చర్యల పేరుతో ఉద్యోగాలు తొలగిస్తారని, పని గంటల పెంపుతో కుటుంబ జీవితానికి దూరమవుతామని వారు ఆవేదన చెందుతున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రీస్ కమ్యూనిస్టు (కెకెఇ) పార్టీ కార్యదర్శి డిమిట్రిస్ కౌట్సౌంబాస్ పాల్గొని మద్దతు తెలిపారు. 21వ శతాబ్దపు కృత్రిమ మేధస్సు యుగంలో కార్మికులు పనిచేసే సమయం తగ్గాలి, వారి జీవన ప్రమాణాలు, సౌకర్యాలు పెరగాలని కాని ప్రభుత్వ నిర్వాకంతో దానికి రివర్స్‌లో జరుగుతుందని విమర్శించారు. పని గంటలు పెంపు వికృతమైన చర్య అని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వారానికి ఐదు రోజులు పని దినాలు, రోజుకు 7 గంటల పని కోసం కార్మికలోకం ఉద్యమించాలన్నారు. కార్మికుల మద్దతుగా యూనివర్శిటీ విద్యార్థులు, రైతులు, చిన్న వర్తకందారులు తదితరులు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

మరింత శక్తితో సైద్ధాంతిక పోరాటం

● **ఇండియా వేదిక అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి**

న్యూఢిల్లీ : నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సిపి రాధాకృష్ణన్‌కు ఇండియా వేదిక అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఈ ఎన్నికల్లో ఎంపిలు వెలువరించిన తీర్పును అంగీకరిస్తున్నా. ఈ ప్రయాణం నాకు లభించిన గొప్ప గౌరవం. ఎన్నికల్లో ఫలితం అనుకూలంగా లేకపోయినా, మనం సమిష్టిగా ముందుకు సాగడానికి ప్రయత్నించిన లక్ష్యం బాగుంది. ఈ సైద్ధాంతిక పోరాటం మరింత శక్తితో కొనసాగుతుంది. నన్ను ఉమ్మడి అభ్యర్థిగా నిలబెట్టిన ప్రతిపక్ష పార్టీల నాయకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు' అని తెలిపారు. అలాగే, 'మన ప్రజాస్వామ్యం విజయం ద్వారా మాత్రమే కాదు, సంభాషణ, అసమ్మతి గళంలో పాల్గొనే స్ఫూర్తి ద్వారా బలపడుతుంది. ఒక పౌరుడిగా, మనల్ని కలిపి ఉంచే సమానత్వం, సోదరభావం , స్వేచ్ఛ యొక్క ఆదర్శాలను నిలబెట్టడానికి నేను కట్టుబడి ఉన్నా. మన రాజ్యాంగం మన జాతీయ జీవితానికి మార్గదర్శక కాంతిగా కొనసాగాలని కోరుకుంటున్నా' అని తెలిపారు.



పోలవరం నిధులపై చర్చ

● **కేంద్ర జలశక్తి మంత్రితో లోకేష్ భేటీ**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పోలవరం నిధులు విడుదల చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు. మంగళవారం నాడిక్కడ కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌ను రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోని గత 15 నెలలుగా కూటమి పాలనలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేంద్రమంత్రికి ఆయన వివరించారు. అలాగే పోలవరం నిధులు, నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు.

హిమాచల్ ప్రదేశ్‌లో మోడీ ఏరియల్ సర్వే

సిమ్లా : భారీ వరదలు, కొండచరియలు విరిగి పడి అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్‌లో పరిస్థితిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం ఏరియల్ సర్వే ద్వారా సమీక్షించారు. ముఖ్యంగా మండి, కులు జిల్లాల్లో పరిస్థితిని సమీక్షించారు. మంగళవారం ముందుగా గగ్గల్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, ఉప ముఖ్యమంత్రి ముఖేష్ అగ్నిహోత్రి, ఇతర బిజెపి ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. తరువాత ఇక్కడ నుంచి మోడీ ఏరియల్ సర్వే కొరకు బయలుదేరి వెళ్లారు. దీని తరువాత ముఖ్యమంత్రి, ఇతర అధికారులు, బిజెపి నాయకులతో జరిగి సమీక్షా సమావేశంలోనూ మోడీ పాల్గొన్నారు. జూన్ 20 నుంచి ఈ నెల 8 వరకూ సంభవించిన భారీ వర్షాల కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌కు రూ.4,122 కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు మోడీకి వివరించారు. 370 మంది మరణించారని చెప్పారు. మరో 41 మంది ఆచూకీ లేకుండా పోయారని వివరించారు. 6,344 ఇళ్లు, 461 దుకాణాలు, కర్మాగారాలు పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బతిన్నాయని వెల్లడించారు. 1748 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 461 మంచి నీటి సరఫరా పథకాలకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు.

సరళీకరణ విధానాల వల్లే
వ్యవసాయ సంక్షోభం

- కిసాన్ సభ ప్రధానకార్యదర్శి విజూకృష్ణన్

ప్రజాశక్తి- కడప అర్బన్

సరళీకరణ విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూకృష్ణన్ అన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన 'కార్పొరేట్ల కబంధ హస్తాల్లో వ్యవసాయ రంగం' పుస్తకాన్ని మంగళవారం ఆయన కడపలోని హరిత హోటల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజూకృష్ణన్ మాట్లాడుతూ పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్య చేసుకుంటున్నారని వివరించారు. రైతులు పండించిన పంటలకు సమగ్ర ఉత్పత్తి ఖర్చులు 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని డాక్టర్ స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. వ్యవసాయ రంగాన్ని విదేశీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి కుట్రలు పన్నుతోందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా రైతాంగం పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణయ్య, దస్తగిరిరెడ్డి, రైతు సంఘం నాయకులు కుమార్ స్వామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, హరిచంద్రారెడ్డి పాల్గొన్నారు.



కార్పొరేట్ల కబంధ హస్తాల్లో వ్యవసాయ రంగం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విజూకృష్ణన్

ప్రవాసాంధ్రులు శక్తిమంతులుగా ఉండాలి

- జర్మన్ పర్యటనలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రవాసాంధ్రులు శక్తిమంతులుగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలనశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. వారం రోజులుగా విదేశీ పర్యటనలో ఉన్న ఆయన జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత దౌత్య కార్యాలయాన్ని సందర్శించారు. భారత కాన్సులేట్ బృందంతో సమావేశమయ్యారు. జర్మనీలో ఉంటున్న తెలుగువారి యోగక్షేమ సమాచారాలు, అక్కడ తెలుగు ఎన్నారైలకు ఉన్న ఉపాధి అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. ఎపిఎన్‌ఆర్‌ఐల అభివృద్ధికి ఎపిఎన్‌ఆర్‌టి విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై జర్మన్ కాన్సులేట్ బృందంతో కలిసి చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రోత్సాహకాలు ఇస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో తెలుగు సంస్థల అధ్యక్షులు ప్రభంజన్, వెలగా సూర్య, జవ్వాజి కృష్ణ, టిట్టు, సుమంత్, నరేష్, పవన్, శివ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ రద్దు : హైకోర్టు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యుపిఎస్‌సి కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం మళ్లీ మూల్యాంకనం జరపాలని టిజిపిఎస్‌సిని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తి చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. గ్రూప్-1 మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు, ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపికైన అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై ఏడున న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు.

మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సిపిఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి (అలియాస్ దేవ్‌జీ నియమితులయ్యారు. నంబాల కేశవరావు మరణంతో కేంద్ర కార్యదర్శి పదవి ఖాళీగా ఉంది. ఆయన స్థానంలో తిరుపతిని నియమించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన తిరుపతి.. మావోయిస్టు భావజాలానికి ఆకర్షితుడై 1983లో పార్టీలో చేరారు. దళ సభ్యుడి నుంచి కేంద్ర కార్యదర్శి వరకు ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. ప్రస్తుతం కేంద్ర కమిటీ సభ్యుడిగా, మిలీషియా ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీ రసాని భూషయ్య, తండ్రి : రామారావు, డి నెం.3-149, దాములూరు, ఇబ్రహీంపట్నం - 521180. (తనఖాదారు & ఋణగ్రహీత).
2. శ్రీ రసాని భూషయ్య, తండ్రి : రామారావు, డి.నెం.3-27, దాములూరు, ఇబ్రహీంపట్నం - 521180. (తనఖాదారు & ఋణగ్రహీత).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఇబ్రహీంపట్నం బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత శ్రీ రసాని భూషయ్య, తనఖాదారు మరియు హామీదారులు వారిని లోనుకు సంబంధించిన బకాయి **రూ. 8,79,900.55 (అక్షరాల ఎనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల రూపాయలు మరియు యాభై ఐదు పైసలు మాత్రమే)** వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 05.06.2025 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 22.08.2025**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ప్రజాశక్తి** (తెలుగు) & **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.26.08.2025న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **01.07.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 8,79,912.35 (అక్షరాల ఎనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల పన్నెండు రూపాయలు మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే),** వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా, ఇంతకుముందు కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ పరిధి, ఇబ్రహీంపట్నం మండలం, దాములూరు గ్రామ పంచాయితీ ఏరియా, దాములూరు గ్రామం, ఆర్.ఎస్ నెం.6/1 వద్ద విస్తీర్ణం 484 చ॥గ॥లు స్థలం నందు 782 చ॥అ॥లుతో ఆర్‌సిసి భవనం, 90 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో టైల్డ్ రూఫ్ లెట్రీన్ మరియు బాత్రూమ్ అసెస్‌మెంట్ నెం.197, డోర్ నెం. 3-149 తో అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు. **హద్దులు: తూర్పు:** ఎన్. లక్ష్మయ్య గారి ఆస్తి, **దక్షిణం:** కృష్ణా నది, **పడమర:** ఆర్. భూషయ్య గారి మిగిలిన ఆస్తి, **ఉత్తరం:** పంచాయితీ బజార్.

తేది: 03.09.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. M/s **వైష్ణవి మార్కెటింగ్, ప్రొప్రయిటర్:** కె పద్మిని, 11 40 131, వంకదారు కాంప్లెక్స్, పులిపాటివారి వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001.
2. **శ్రీమతి కొల్లూరు పద్మిని, భర్త: బాల వెంకట సుబ్బారావు,** 76 8 1 39 1, దావులూరివారి వీధి, ఇంద్రకీలాద్రి అపార్ట్‌మెంట్, భవానీపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, బకింగ్‌హాంపేట బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత M/s వైష్ణవి మార్కెటింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: కొల్లూరు పద్మిని, తనఖాదారు మరియు హామీదారులు వారిని లోనుకు సంబంధించిన బకాయి **రూ. 25,85,577.00 (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే)** వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 20.03.2025 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 26.05.2025** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ప్రజాశక్తి** (తెలుగు) & **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.28.05.2025న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **01.09.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 28,10,655.65 (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల పదివేల ఆరు వందల యాభై ఐదు మరియు పైసలు అరవై ఐదు మాత్రమే),** వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు గ్రామ పంచాయితీ, ఆర్.యస్.నెం.1035/1, తాజా ఆర్.యస్.నెం. 1036/1బి, మొత్తం ఎ. 3.81 సెంట్లులో APCRDA యల్‌పి.నెం. 52/2018/VJA ద్వారా లేఅవుట్ **ప్లాట్ నెం. 35 లోని 150 చ॥గ॥ లేదా 125.415 చ॥మీ॥ ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 34 యొక్క ఆస్తి, **పడమర:** ప్లాట్ నెం. 14 యొక్క ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నెం. 36 యొక్క ఆస్తి. **టైటిల్ హోల్డర్:** శ్రీమతి కొల్లూరు పద్మిని.

తేది: 03.09.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. **శ్రీ పొల్లా ఆంజనేయులు, తండ్రి: పొల్లా పిచ్చయ్య,** లక్ష్మి రెసిడెన్సీ, జిఎఫ్-1 గ్రౌండ్‌ఫ్లోర్, పెనమలూరు మండలం, కానూరు మునిసిపాలిటీ మరియు **మరియొక చిరునామా:** 1-21 రామాలయం దగ్గర, పెద్ద అగ్రహారం, పిడుగురాళ్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522437.
2. **శ్రీమతి పొల్లా సంధ్య, భర్త: పి. ఆంజనేయులు,** లక్ష్మి రెసిడెన్సీ, జిఎఫ్-1 గ్రౌండ్‌ఫ్లోర్, పెనమలూరు మండలం, కానూరు మునిసిపాలిటీ మరియు **మరియొక చిరునామా:** 1-21, రామాలయం దగ్గర, పెద్ద అగ్రహారం, పిడుగురాళ్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522437.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, బకింగ్‌హాంపేట బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత శ్రీ పొల్లా ఆంజనేయులు మరియు శ్రీమతి పొల్లా సంధ్య, తనఖాదారు మరియు హామీదారులు వారిని లోనుకు సంబంధించిన బకాయి **రూ. 19,47,022.00 (అక్షరాల పంతొమ్మిది లక్షలు నలభై ఏడు వేల ఇరవై రెండు రూపాయలు మాత్రమే)** వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 10.03.2025 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 28.05.2025** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ప్రజాశక్తి** (తెలుగు) & **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.30.05.2025న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **08.08.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 20,37,024.40 (అక్షరాల ఇరవై లక్షల ముప్పై ఏడు వేల ఇరవై నాలుగు రూపాయలు మరియు నలభై పైసలు మాత్రమే)** వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

ఎన్‌టిఆర్ జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, కానూరు మున్సిపాలిటీ, ఆర్.ఎస్. నెం. 2/8, మొత్తం 344.66 చ॥గ॥ లేదా 288.17 చ॥మీ॥ల విస్తీర్ణంలో అనిర్దేశపు మరియు అవిభాజ్యపు వాటా 35 చ॥గ॥ లేదా 29.26 చ॥మీ॥ స్థలం. **హద్దులు: తూర్పు:** 33' వెడల్పు పంచాయితీ బజారు, **దక్షిణం:** వివిఎస్ మల్లికార్జునరావు ఆస్తి, **పడమర:** బి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** వి. రత్తమ్మ ఆస్తి.
పైన తెలిపిన స్థలంలో నిర్మించిన అపార్ట్‌మెంట్ "లక్ష్మి రెసిడెన్సీ", గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 912 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని), 40 చ॥అ॥ పార్కింగ్ ఏరియా కలిగిన **ఫ్లాట్ నెం. జిఎఫ్-1. హద్దులు: తూర్పు:** పార్కింగ్, **దక్షిణం:** వివిఎస్ మల్లికార్జునరావు ఆస్తి, **పడమర:** బి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** వి. రత్తమ్మ ఆస్తి.

తేది: 03.09.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank — **శాఖా కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్. 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు - 560068.

దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంకు అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత / సహ రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	జి. మల్లిఖార్జున రావు/ గండూరి వెంకట పద్మజ/ LBGTR00001845406 LBHYD00002866919	పేర్కొన్న విధంగా, లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంటులో కవర్‌చేయబడిన ఆస్తి యొక్క అన్ని భాగాలు మరియు ముక్కలు 1150 చ.అ.లు. ఫ్లాట్ నం. 403, 3వ అంతస్తు, భావనా టవర్స్, డో.నం.డబ్ల్యూ బి3-299 దగ్గర, డో.నం. 80/2,94/1, పిన్: 522201, మరుప్రల వారి పాలెం గ్రామం, బాపట్ల-522101, కొలతలు మరియు సరిహద్దులు : ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం : రోడ్డు, తూర్పు: ఇతరుల భూమి, పడమర: రోడ్డు/స్వాధీనతా తేది : 06.09.2025	09.09.2020/ Rs. 12,03,205/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 10 సెప్టెంబరు, 2025, ప్రదేశం : గుంటూరు & చీరాల & బాపట్ల — **అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

స్వాధీనతా ప్రకటన

రెఫరెన్స్: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 సబ్ రూల్ (1) క్రింద స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన తేదీలలో మీరు/రుణగ్రహీతలు క్రింద పేరు గలవారు నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. మీరు/రుణగ్రహీతలు నిర్ణీత సమయంలోగా సదరు బకాయిలు మొత్తాను చెల్లించుటలో విఫలమైనందున, SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారు క్రింద తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనము చేసుకోవడమైనది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	తనఖా ఆస్తి వివరణ	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేదీ నాటికి మొత్తం బకాయిలు (రూ.లలో)	స్వాధీనత తేది
1	ముల్లంగి రంగమ్మ, ముల్లంగి జయ ప్రకాష్	ఆంధ్రప్రదేశ్-521286, కృష్ణ, ఉంగుటూరు మం॥, తెలప్రోలు గ్రా॥ మరియు పంచాయతీ, తెలప్రోలు మెయిన్ సెంటర్ దగ్గర, బండారుగూడెం రోడ్, కొత్తపేట, ఆర్.ఎస్. నెం. 1224, డోర్ నెం. 1-96 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కోట యేసుపాదంఆస్తి, దక్షిణం: ముల్లంగి రంగాధర్ రావ్ ఆస్తి, తూర్పు: దేవరపల్లి అగస్టీన్ ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్డు.	04-జులై-25	రూ. 6,87,508/-	6-సెప్టెంబర్-25
2	ఉయ్యూరు దాక్షాయణి, ఉయ్యూరు వాసుబాబు	ఆంధ్రప్రదేశ్-522502, గుంటూరు, గుంటూరు జిల్లా, తాడేపల్లి మం॥, వడ్డేశ్వరం గ్రా॥ మరియు పంచాయతీ, మసీద్ దగ్గర, దిబ్బాల పైన సెంటర్ దగ్గర, ఫ్లాట్ నెం. 2, డి.నెం. 42/6 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 3, దక్షిణం: ఫ్లాట్ నెం. 1, తూర్పు: గోపు అర్జున రావ్ ఆస్తి, పడమర: 20 అడుగుల వెడల్పు రోడ్డు.	04-జులై-25	రూ. 30,12,392/-	6-సెప్టెంబర్-25
3	పడాల సాంబశివ రావ్, పడాల నిర్మలా దేవి	ఆంధ్రప్రదేశ్-520010, ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట, అసెస్‌మెంట్ నెం. 1073190999, ఫ్లాట్ నెం. 8, డోర్ నెం. 40-17-283 బి, ఆర్ఎస్ నెం. 28/2 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మద్ది లక్ష్మయ్య ఆస్తి, దక్షిణం: రాచనూరి అనసూర్య ఆస్తి, తూర్పు: 18' వెడల్పు ఫ్యాక్టరీ రోడ్డు, పడమర: 9' వెడల్పు వెడల్పు రోడ్డు.	04-జులై-25	రూ. 31,66,905/-	6-సెప్టెంబర్-25
4	వల్లూరు శివరామకృష్ణ, వల్లూరు స్వరూప రాణి, వల్లూరు వీర రాఘవులు	ఆంధ్రప్రదేశ్-521163, కృష్ణ జిల్లా, భద్రిరాజుపాలెం గ్రామపంచాయతీ, తొట్లవల్లూరు మం॥, బద్రాచిపాలెం, సౌత్ వల్లూరు గ్రా॥, డి.నెం. 4-752/1, ఆర్ఎస్ నెం. 293-10ఎ, డి.నెం. 4-752/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వల్లూరు రాజ కుమార్ ఆస్తి, దక్షిణం: వల్లూరు శ్రీనివాస రావ్ ఆస్తి, తూర్పు: 4' వెడల్పు జాయింట్ వాక్ వే, పడమర: పంచాయతీ రోడ్డు.	04-జులై-25	రూ. 8,79,872/-	6-సెప్టెంబర్-25

బకాయి మొత్తాన్ని చెల్లించుటలో రుణగ్రహీత విఫలమైనారు. రుణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి ఇక్కడ ఇస్తున్న నోటీసు ఏమనగా, పైన చెప్పబడిన చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క నియమం 8తో చదవదగిన రూల్ క్రింద పైన పేర్కొన్న తేదీన, క్రింది సంతకము చేసినవారు అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలతో ఇక్కడ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. **రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమును** ఇందుమూలముగా హెచ్చరించడమేమనగా, పైన తెలిపిన ఆస్తులు/సెక్యూర్డ్ అస్సెట్స్‌తో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు మరియు చెప్పబడిన ఆస్తులు/సెక్యూర్డ్ అస్సెట్స్‌తో ఏవేని లావాదేవీలు జరపదలచిన వారు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారికి ఇక్కడపైన పేర్కొన్న మొత్తం, దానిపై తదుపరి వడ్డీతో సహా చెల్లించుటకు లోబడి ఉంటుంది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

తేది: 10.09.2025
ప్రదేశం: విజయవాడ, ఆంధ్రప్రదేశ్
అధీకృత అధికారి సంతకం, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

Notice for Storage and Sale of 100% Water Soluble Mixture of Fertilizers for use in Agriculture
Please refer to the Order-Requirement No.2900 (E} Dated 24th October 2015 in FCO 1985

ICL Management & Trading India Pvt Ltd. is pleased to inform the general public and the Farmer in particular that with reference to the Order No.2900 (E) dated 24th October 2015 issued by Ministry of Agriculture and Farmers Welfare and amendment(I) thereafter,that we import, Store & Sell following 100% Water Soluble Fertilizers in the state of Andhra Pradesh and Telangana

S No	Compositions	NPK 7:50:7 +2 Zn	NPK 00:58:18	NPK 00:42:42	NPK 00:53:13 +5CaO	NPK 00:43:30 +2Fe	NPK 12:36:05+ 4MgO+4S	NPK 15:30:15	NPK 0:43:35	NPK 12:36:10 +2 Zn	NPK 13:10:27 +5 Mgo	NPK 00:55:15 +5 Mgo	NPK 10:14:34 +4Cao	NPK 5-24-32+ 4MgO+3S	NPK 7-23-23+ 4MgO	NPK 11:5:15+8 Cao+4Mgo
1	Moisture %, Maximum	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5
2	Nitrogen % by weight, minimum	7	0	0	0	0	12	15	0	12	13	0	10	5	7	11
3	P2 05 % , Minimum	50	58	42	53	43	36	30	43	36	10	55	14	24	23	5
4	K20 % , Minimum	7	18	42	13	30	5	15	35	10	27	15	34	32	23	15
5	Cao Minimum	0	0	0	5	0	0	0	0	0	0	0	4	0	0	8
6	Mgo Minimum	0	0	0	0	0	4	0	0	0	5	5	0	4	4	4
7	Fe Minimum	0	0	0	0	2	0	0	0	0	0	0	0	0	0	0
8	S Minimum	0	0	0	0	0	4	0	0	0	0	0	0	3	0	0
9	Zn Minimum	2	0	0	0	0	0	0	0	2	0	0	0	0	0	0
10	Total Chloride %, Maximum	1.5	1.5	1.5	1.5	1.5	1.5	1.5	1.5	1.5	1.5	1.5	1.5	1.5	1.5	1.5
11	Matter insoluble %,Maximum	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5
12	Sodium as Nacl %,Maximum	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5	0.5
13	Lead as pb %, Maximum	0.003	0.003	0.003	0.003	0.003	0.003	0.003	0.0030	0.003	0.003	0.003	0.003	0.003	0.003	0.003
14	Cadmium as cd %, Maximum	0.0025	0.002	0.0025	0.0025	0.002	0.0025	0.0025	0025	0.0025	0.0025	0.0025	0.0025	0.0025	0.0025	0.0025
15	Arsenic as AS %, Maximum	0.01	0.01	0.01	0.01	0.01	0.01	0.01	0.01	0.01	0.01	0.01	0.01	0.01	0.01	0.01

ICL Management & Trading India Pvt. Ltd.
306,Tower A, Millennium Plazza, Sec-27,Gurgaon-122002,Haryana{INDIA)
Customer Care: Ph No: 0124-4044186. EMail: Marketing@ iclferti india .com,Web : www.icl-group.com

---

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.59-14-2ఏ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ 520008.
సంప్రదించండి: శ్రీ.త్యాగరాజన్, మహమ్మద్ రహీస్, మొబైల్ నెం/ ఫోన్ నెం.8124000030 / 6374845616.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి సాధారణంగామరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/ తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన స్థిరాస్తులను **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి **లాంఛనప్రాయంగా/ భౌతికంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు. అవి ఇకమీదట **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**గా పేర్కొనబడును. సెక్యూర్డ్ ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే"** మరియు **"ఏదైతో ఎలా ఉందో అలాగే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్: http://bankauctions.in ద్వారా నిర్వహించబడును.

క్ర. సం	ఖాతా నెంబరు మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేర్లు	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం మరియు తేదీ	ఆస్తి / ఆస్తులకు సంబంధించిన వివరణ	రిజర్వు ధర / ధరావత్తు డిపాజిట్ మొత్తం / బిడ్ పెంపుదల మొత్తం
1	**Loan Account No. ML01GUN00000023098 & HE01GUN00000014000** 1) **పిట్టల నాగరాజు, 2) వెంకట రత్నం పిట్టల, 3) శ్రీ విజయ గణపతి మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్స్, 4) చందు వీర కుమార్ పిట్టల,** అందరి నివాసం: 8-3-215, 6వ లైన్, నెహ్రూ నగర్ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ దగ్గర, బుచ్చయ్య తోట, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522001.	08-10-2024 & Rs. 81,54,070/- as on 08-10-2024	ఆర్‌సిసి బిల్డింగ్‌తో పాటుగా 100 చ.గ.లు (83-61 చ.మీ.ల) స్థలం విస్తీర్ణం డోర్ నెం.8-5-245 గల ఇంటికి తూర్పున, అసిస్టెంట్ నెం.15955, కానీ పన్ను రసీదు ప్రకారం అసిస్టెంట్ నెం.1021062912, కొత్త వార్డ్ నెం.5, బ్లాక్ నెం.1, టి.ఎస్.నెం.7, మెయిన్ రోడ్, బుచ్చయ్యపేట, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు సబ్-రిజిస్టర్, గుంటూరు జిల్లా పరిధిలో కలదు. **సరిహద్దులు: తూర్పు:** మున్సిపాలిటీ ప్రధాన రోడ్డు, **దక్షిణం:** గుడపాటి సుబ్రమణ్యం ఆస్తి, **పడమర:** పిట్టల వెంకటేశ్వరరావు ఆస్తి, **ఉత్తరం:** మున్సిపాలిటీ రోడ్డు. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, గుంటూరులోని ఆస్తి మొత్తం దీని డి.నెం.415/బి1, ప్లాన్ బి.పి.నెం.14/1995, ప్లాట్ నెం.30 నుండి 32, అసెస్‌మెంట్ నెం.16935/సి మరియు కొత్త అసెస్‌మెంట్ నెం.64840, డోర్ నెం:8-13-128, విస్తీర్ణం 100 చదరపు గజాలు, టైల్డ్ ఇల్లు **సరిహద్దులు: తూర్పు:** తోట మోహనరావు స్థలం, **దక్షిణం:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **పడమర:** బెజవాడ జయ స్థలం, **ఉత్తరం:** గుడిమెట్ల సంపూర్ణ ఆస్తి. **(భౌతిక స్వాధీనతా)**	Rs.76,50,000/- Rs.7,65,000/- Rs.1,00,000/-
2	**Loan Account No. HE01GUN00000021260** 1) **అజయ్ కురేటి తండ్రి కురేటి వెంకటాద్రి, 2) కురేటి ధనలక్ష్మి, కెరాఫ్ కురేటి అజయ్, 3) కురేటి వెంకటాద్రి, 4) కురేటి అన్నపూర్ణ,** అందరి నివాసం: నెం.1-12-24, మండల ఆఫీసు దగ్గర, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. 5) **కురేటి ఫీడ్స్,** నెం.242/3, జిబిసి.రోడ్, దండమూడి, కట్టెంపూడి, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124.	13-02-2024 & Rs. 35,64,900/- as on 13/02/2024	గుంటూరు జిల్లా, పొన్నూరు ఉప జిల్లా, పొన్నూరు మునిసిపాలిటీ, పొన్నూరు గ్రామం, 2వ వార్డు, 1వ బ్లాక్ డోర్ నెం.1-12-24 & డోర్ నెం.1-12-25, సర్వే నెం.386/20, విస్తీర్ణం: 92 చదరపు గజాలు, గ్రౌండ్ ఫ్లోర్ 630 చదరపు అడుగులు, మొదటి అంతస్తు 630 చదరపు అడుగులు, ఆర్.సి.సి.బిల్డింగ్ సైట్. **సరిహద్దులు: తూర్పు:** డొంక రోడ్ 18-9-అజలు, దక్షిణం: గోపీ సెట్టి నరసింహారావు ఇల్లు 43-3 అ.లు, **పడమర:** నామయ్య ఇల్లు 18-6 అ.లు, **ఉత్తరం:** యరసాని వెంకట రాయుడు వీధి 9-3 అ.లు-46. **(లాంఛనప్రాయ స్వాధీనతా)**	Rs.37,00,000/- Rs.3,70,000/- Rs.50,000/-
3	**Loan Account No. HE01GUN00000025449** 1) **శ్రీనివాసరావు జొన్నా, 2) ఉషారాణి జొన్నా,** ఇరువురి నివాసం: 9-262-1, సోమసుందర్ పాలెం, తెనాలి, గుంటూరు-522202. 3) **ఎస్ఎస్ఆర్ కూల్‌డ్రింక్స్ మరియు జనరల్ స్టోర్స్,** 9-265, రాజానగర్, సోమసుందరపాలెం, తెనాలి, గుంటూరు, ఆం.ప్ర-522202.	11-03-2025 & Rs.35,38,732/- as on 11-03-2025	**ఆస్తి శ్రీమతి జొన్నా ఉషారాణి (సహ-దరఖాస్తుదారు)కి చెందినది:** గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్, జిల్లా, కాటేవరం హామ్లెట్, సోమసుందరపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, కాటవరం గ్రామం, డోర్ నెం.364/1, ఎక 0-81 సెంట్లకుగాను సోమసుందరపాలెం గ్రామపంచాయతీలోని డోర్ నెం.5-40 సమీపంలోని 140 చదరపు గజాల స్థలం: **సరిహద్దులు: ఉత్తరం:** పిడబ్ల్యుడి ఛానల్ రోడ్, **తూర్పు:** కొప్పు నాగరాజు స్థలం, **దక్షిణం:** నడింపల్లి సుబ్బారావు స్థలం, **పడమర:** బంద్రెడ్డి రామారావు స్థలం. **(లాంఛనప్రాయ స్వాధీనతా)**	Rs.56,00,000/- Rs.5,60,000/- Rs.1,00,000/-
4	**Loan Account No. HE01CRA00000018369** 1) **సువర్చల యేమినేని, 2) సాంబయ్య యేమినేని, 3) కోటేశ్వరావు యేమినేని, 4) యేమినేని వెంకటేశ్వరమ్మ,** అందరి నివాసం: డోర్ నెం.7-361, కర్లపాలెం, గుంటూరు-522111. 5) **ఇవాన్ టేప్స్ ఇండియా,** డోర్.నెం.17-12, తోటవారిపాలెం, చీరాల ప్రకాశం, ఆం.ప్ర-523166.	11-03-2025 & Rs. 40,49,736/- as on 11/03/2025	**ఆస్తి యేమినేని వెంకటేశ్వరమ్మ (సహ దరఖాస్తుదారు)కి చెందినది:** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల ఉప జిల్లా, కర్లపాలెం గ్రామ పంచాయతీ పరిధి, కర్లపాలెంగ్రామం డోర్ నెం.7-361, కర్లపాలెం గ్రామం, డోర్ నెం. 580/6, ఎక.1.05 సెంట్లలో కలదు. **ఐటం నెం.1: 5339.25 చ.లింకుల ఖాళీ సైట్. సరిహద్దులు: తూర్పు:** 2వ ఐటం యొక్క సైట్, 58 లింక్‌లు; **దక్షిణం:** కంకిపాటి నాగరాజు యొక్క స్థలం, 94 లింకులు; **పడమర:**పంచాయత్ బజార్, 55 లింకులు; **ఉత్తరం:** షేక్ మసతనమ్మ దాభా స్థలం, 95 లింకులు, 5339.25 చదరపు లింకులు = 254.1 చ.గ.లు, 200 చ.అ.ల కాంపౌండ్ వాల్ తో: **ఐటం నెం.2: 4668 చ.లింకుల ఖాళీ సైట్. సరిహద్దులు: తూర్పు:** కర్లపాలెం రామారావు మరియు ఇతరుల తడి భూమి, 37 లింకులు; **దక్షిణం:** కంకిపాటి నాగరాజు తండ్రి కంకిపాటి సుబ్బారాజు ఇంటి స్థలం 110 లింకులు, **పడమర:** ఐటం నెం.1 స్థలం-51.5 లింకులు, **ఉత్తరం:** షేక్ మసతనమ్మ భర్త షేక్ బడే సాహెబ్ ఇంటి స్థలం, 101 లింకులు, 4668 చదరపు లింకులు = 229.9చ.గ.లు, పైన పేర్కొన్న రెండు ఐటంలో మొత్తం విస్తీర్ణం ఎక.0-10 సెంట్లు లేదా 484 చదరపు గజాలు. **(లాంఛనప్రాయ స్వాధీనతా)**	Rs.55,00,000/- Rs.5,50,000/- Rs.1,00,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 16-10-2025 ఉ.11.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు (3 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సమర్పణకు చివరి తేది: 15-10-2025 (సా.5.30గం.ల వరకు); తనిఖీచేయు తేది: 13-10-2025 మరియు 14-10-2025 (ఉ.10.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు)

1) ఔత్సాహిక పాల్గొనదారులు/ బిడ్డరుదారులను వెబ్‌సైట్: https://bankauctions.in/ & www.cholamandalam.com/news/auction-notices ను సందర్శించాలని సలహా ఇవ్వడమైనది. ఇ-వేలానికి సంబంధించిన వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్‌కు ఔత్సాహిక బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: **శ్రీ.ముహమ్మద్ రహీస్-8124000030 / 6374845616, మెసర్స్ 4 క్లోజర్: రేఖా, ఫోన్ నెం.8142000062,** ఇ-మెయిల్: CholaAuctionLAP@chola.murugappa.com లో సంప్రదించాలి.
2) ఇ-వేలంలో పాల్గొనే క్రమానికి నియమ నిబంధనల తదుపరి వివరాలకు దయచేసి వెబ్‌సైట్‌ను దర్శించండి: https://bankauctions.in/ & www.cholamandalam.com/news/auction-notices.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 8(6)ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు ప్రకటనగా కూడా దీనిని పరిగణించబడును.

తేది: 10-09-2025, ప్రదేశం: గుంటూరు జిల్లా — సం/- అధీకృత అధికారి, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

మళ్లీ సమాధానం అనవసరం!

• సుప్రీంలో పంజాబ్ వాదనలు • నేడు కూడా కొనసాగనున్న విచారణ



న్యూఢిల్లీ : రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు కాల పరిమితులు విధించవచ్చా లేదా అనే అంశంపై రాష్ట్రపతి పంపిన ప్రస్తావనపై సుప్రీంకోర్టు గత తీర్పే సమాధానమని, మరోసారి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ అంశంపై మంగళవారం కూడా అత్యున్నత న్యాయస్థానం తన విచారణను కొనసాగించింది. 200, 201 అధికరణల కింద గవర్నర్ల విచక్షణ యొక్క రాజ్యాంగ పరిధిని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నేతృత్వాన గల ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తోంది. గవర్నర్లకు అనర్హమైన వీటో వుండదని, వారు తక్షణమే, సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాల్సి వుంటుందని కర్ణాటక, కేరళ ప్రభుత్వాల తరపున వరుసగా తమ వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రమణియన్, కె.కె.వేణుగోపాల్ స్పష్టం చేశారు. అంతేగానీ తమకు వీలైనపుడు చర్యలు తీసుకోరాదని పేర్కొన్నారు. గవర్నర్లు నిరవధికంగా బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా జాప్యం చేయలేరని తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల తరపున పలువురు న్యాయమూర్తులు గత సెషన్‌లో (సెప్టెంబరు 2) విచారణ సందర్భంగా స్పష్టం చేశారు. దాని ఆధారంగా ఈ మంగళవారం విచారణ ప్రారంభమైంది. బుధవారం కూడా విచారణ కొనసాగనుంది.

మళ్లీ సమాధానం అనవసరం

ప్రస్తుత రాష్ట్రపతి ప్రస్తావనలో లేవనెత్తిన రాజ్యాంగపరమైన అంశాలన్నింటికీ తమిళనాడు గవర్నర్ కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పు సమాధానమిచ్చేసిందని, మళ్లీ కొత్తగా ఈ ప్రస్తావనకు సమాధానాలివ్వడం అనవసరమని పంజాబ్ ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది అరవింద్ దతార్ చెప్పారు. రాజ్యాంగం సమర్థవంతంగా పనిచేయడానికి, ప్రజా విశ్వాసాన్ని పరిరక్షించుకోవడానికి కాలపరిమితులు విధించుకోవడం ముఖ్యమైనప్పుడు సుప్రీంకోర్టు వాటిని విధించవచ్చని అన్నారు. సుప్రీంకోర్టు ముందుకు వచ్చిన ప్రతీ కేసూ అనేక ప్రశ్నలను లేవదీస్తుందని, వాటన్నింటినీ ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌లే విచారించాలా? అని ఆయన ప్రశ్నించారు.

జనసంఘ్ నుంచి ఉప రాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్...

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో



ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సిపి రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వారు. తిరుప్పూర్‌లో 1957 అక్టోబర్ 20న ఆయన జన్మించారు. 1974లో జనసంఘ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడయ్యారు. 1998, 1999లో కోయంబత్తూరు ఎంపిగా ఎన్నికయ్యారు. 2004, 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2004 నుంచి 2007 వరకు తమిళనాడు బిజెపి అధ్యక్షులుగా పని చేశారు. 2023 ఫిబ్రవరి 12న ఝార్ఖండ్ గవర్నరుగా నియమితులయ్యారు. తెలంగాణ గవర్నరుగా తమిళిసై సౌందరరాజన్ 2024 మార్చి 18న రాజీనామా చేయడంతో తెలంగాణ గవర్నర్ (అదనపు బాధ్యతలు)గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా సిపి రాధాకృష్ణన్‌కు అప్పగిస్తూ 2024 మార్చి 19న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ గవర్నర్‌గా 2024 జులై 31 వరకు అదనపు బాధ్యతలు, పుదుచ్చేరి గవర్నర్‌గా 2024 ఆగస్టు 6 వరకు పనిచేశారు. 2024 జులై 27న మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయిర్ బోర్డు ఛైర్మన్‌గా పనిచేశారు.

రాహుల్ పౌరసత్వంపై పిటిషన్‌దారుడ్ని విచారించిన ఇడి

న్యూఢిల్లీ : లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పౌరసత్వాన్ని ప్రశ్నిస్తూ పిటిషన్ వేసిన కర్ణాటకకు చెందిన బిజెపి కార్యకర్త ఎస్.విఘ్నేష్ శిశిర్‌ను ఇడి అధికారులు విచారించారు. రాహుల్‌గాంధీ బ్రిటన్ పౌరుడని, ఈ కారణంగా భారత్‌లో జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి రాహుల్ అనర్హుడని కూడా పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను ఆగస్టు 30న విచారించిన అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ అక్టోబర్ 9కి వాయిదా వేసింది.

'వివేకా' హత్య కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ ఈ నెల 16కు వాయిదా పడింది. హత్యకు సంబంధించి తదుపరి దర్యాప్తు అవసరమా? లేదో చెప్పాలని గత విచారణ సందర్భంగా సిబిఐని సుప్రీంకోర్టు కోరింది. దీంతో మంగళవారం జరిగిన విచారణలో అఫిడవిట్ దాఖలు చేసేందుకు దర్యాప్తు సంస్థ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు సమయం కోరారు.

కొనసాగుతోన్న ఉపరితల ఆవర్తనం

(మొదటి పేజీ తరువాయి)

తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని ప్రఖర్‌జైన్ పేర్కొన్నారు. 12న ఏలూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.

నల్లపాడులో 71.5 మిల్లీమీటర్ల వర్షపాతం

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం పలుచోట్ల వర్షపాతాలు నమోదయ్యాయి. గుంటూరు జిల్లా నల్లపాడులో 71.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాకుమానులో 52, ప్రకాశం జిల్లా బి నిడమానూరులో 48.5, బాపట్ల జిల్లా మూల్పూరులో 45.5, గూడవల్లిలో 42, అల్లూరి జిల్లా జి మాడుగులలో 38, తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో 37 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది..

గిరిజన కాఫీ రైతులను ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని ఎకరాకు రూ.50 వేలు పరిహారం ఇవ్వాలని కోరారు. ఏజెన్సీ కాఫీ తోటల రక్షణకు చర్యలు తీసుకోవాలని, తెగులు నివారణకు ప్రభుత్వ ఖర్చుతో మందులు, కూలీలు ఏర్పాటు చెయ్యాలని సూచించారు. ఇప్పుడిప్పుడే పాడేరు ఏజెన్సీ ఆర్గానిక్ కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీ కాఫీని ప్రమోట్ చెయ్యడానికి పార్లమెంట్లో ప్రత్యేక స్టాల్ కూడా ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రధాని స్వయంగా మన్ కి భాత్ కార్యక్రమంలో ఏజెన్సీ కాఫీ రైతుల గొప్పతనం గురించి ప్రస్తావించారని, కానీ రైతులకు కేంద్రం నుండి ఎలాంటి రాయితీలూ ప్రకటించలేదని పేర్కొన్నారు. తోటలకు ఇన్సూరెన్స్ సదుపాయం లేదని, పాడేరు ఏజెన్సీలో కాఫీ తోటల విస్తరణ, విత్తనాలు చీడపీడలు నివారణకు కాఫీ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. కాఫీ బోర్డు, జిసిసి ద్వారా మార్కెట్‌లో అరకు కాఫీని ప్రమోట్ చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పాడేరు ఏజెన్సీలో బెరిబోరార్ తెగులు సోకి నష్టపోతున్న కాఫీ తోటలను ఆదుకోవాలని, కాఫీ రైతుల కేంద్రం నుండి రాయితీలు వచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బెరిబోరార్ తెగులు సోకిన తోటలకు ప్రభుత్వ ఖర్చుతో అన్ని రకాల నివారణా చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. తెగులు సోకిన పళ్లకు కిలో 200 రూపాయలు ఇవ్వాలని, నష్టపోయిన కాఫీ తోటలకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని, పాడేరు కేంద్రంగా కాఫీ పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా మార్కెటింగ్ బాధ్యత చూడాలని డిమాండు చేశారు.

ఏడాది జైల్లో వుండాల్సిందే

● థాయి మాజీ ప్రధాని తక్సిన్ షినవత్రాకు కోర్టు ఆదేశాలు

బ్యాంకాక్ : ఏడాది జైల్లో వుండి జైలు శిక్షను పూర్తి చేయాల్సిందేనని థాయిలాండ్ మాజీ ప్రధాని తక్సిన్ షినవత్రా కేసులో థాయిలాండ్ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఆస్పత్రిలో ఉన్న సమయంలో ఆయన ఎగవేసిన జైలుశిక్షను అనుభవించాల్సిందేనని కోర్టు ఆదేశించింది. తక్సిన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారని స్థానిక మీడియా తెలిపింది. రెండు దశాబ్దాలుగా దేశ రాజకీయాల్లో ఆధిపత్యం వహించిన శక్తివంతమైన రాజకీయ కుటుంబానికి ఈ తీర్పు మరో ఎదురుదెబ్బ. 11 రోజుల క్రితం తక్సిన్ షినవత్రా కుమార్తె పెటోంగ్‌టార్న్ షినవత్రను కోర్టు ప్రధాని పదవి నుండి తొలగించిన సంగతి తెలిసిందే. 2006లో సైనిక తిరుగుబాటు కారణంగా షినవత్ర పదవి నుండి వైదొలిగారు. 2008లో ఆయనపై వచ్చిన ఆరోపణలపై జైలు శిక్ష విధించడంతో తక్సిన్ దేశం నుండి పారిపోయారు. 15 ఏళ్ల స్వీయ ప్రవాసం నుండి 2023లో దేశానికి తిరిగి వచ్చిన తర్వాత తక్సిన్ కొన్ని గంటలు మాత్రమే జైలులో ఉన్నారు ఆ వెంటనే ఆయనను గుండె, ఛాతీ నొప్పులతో ఆస్పత్రికి తరలించారు. ఇది రాజకీయ వివాదానికి, ప్రజల ఆగ్రహానికి దారితీసింది. ఆయన స్వదేశానికి తిరిగొచ్చిన తర్వాత గతంలో నమోదైన కేసులో భాగంగా ఆయనకు సుప్రీంకోర్టు ఎనిమిదేళ్ల జైలు శిక్ష విధించింది. తక్సిన్ అనారోగ్యాన్ని దృష్టిలోఉంచుకొని శిక్షను ఏడాదికి తగ్గిస్తూ థాయిలాండ్ రాజు నిర్ణయం తీసుకున్నారు. తక్సిన్ ఆరు నెలల తర్వాత పెరోల్‌పై విడుదలయ్యారు. ఆ తర్వాత ఆయన ఆస్పత్రిలోని విఐపి విభాగంలోనే వున్నారు. అప్పటి శిక్షను ఇప్పుడు పూర్తిగా అనుభవించాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది.

ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రికి ఆతిథ్యమివ్వడం సిగ్గుచేటు

● ఇజ్రాయిల్‌తో అన్ని రకాల సంబంధాలు రద్దు చేసుకోవాలని సిపిఎం డిమాండ్

న్యూఢిల్లీ : ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మాట్రిచ్ భారత్ పర్యటనను సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో ఒక ప్రకటన విడుదల చేసింది. భారత ప్రభుత్వంతో ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందంపై సంతకాలు చేయడానికి ఆయన నేతృత్వంలో ఇజ్రాయిల్ ప్రతినిధి బృందం భారత్‌లో పర్యటించింది. పాలస్తీనా ప్రజలను బలవంతంగా తరలించడం ద్వారా గాజాను ఆక్రమించినందుకు నెతన్యాహు ప్రభుత్వాన్ని బలపరిచే మితవాద జాత్యహంకార పార్టీకి చెందిన వ్యక్తి స్మాట్రిచ్. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌ను ఇజ్రాయిల్‌లో విలీనం చేసుకోవాలన్న ప్రతిపాదనలు తొలుత చేసింది కూడా ఆయనే.

పాలస్తీనా జాతి ప్రక్షాళనకు సంబంధించిన ఆయన విస్తరణవాద విధానాల ఫలితంగా ఆయన తమ దేశానికి రాకూడదని అనేక దేశాలు నిషేధం విధించాయి. వాటిల్లో కొన్ని దేశాలైతే ఇతరత్రా ఆంక్షలు కూడా విధించాయి. ఆ దేశాల్లో బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, నార్వే, నెదర్లాండ్స్, స్లొవేనియా, న్యూజిలాండ్‌లు వున్నాయి.

అటువంటి వ్యక్తికి మోడీ ప్రభుత్వం ఆతిథ్యమివ్వడం, పైగా ప్రతిరోజూ గాజా ప్రజలు ఊచకోతకు గురవుతున్న తరుణంలో ఇజ్రాయిల్ ప్రభుత్వంతో ఒప్పందాలపై సంతకాలు చేయడం సిగ్గుచేటైన విషయమని సిపిఎం పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఈ అధ్యాయం చూస్తుంటే నెతన్యాహు ప్రభుత్వంతో మోడీ ప్రభుత్వం ఎంత లోతైన, దృఢమైన సంబంధాలు కొనసాగిస్తోందో, పైగా గాజాలో కొనసాగుతున్న భయంకరమైన మారణకాండపై మోడీ ప్రభుత్వ ఉదాసీనత కూడా స్పష్టమవుతోందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. గాజాలో తక్షణమే కాల్పుల విరమణకు అంగీకరించి, పాలస్తీనా సమస్యకు న్యాయమైన, శాంతియుత పరిష్కారం దిశగా కృషి చేసేవరకు ఇజ్రాయిల్‌తో అన్ని రకాలైన సైనిక, భద్రతా, ఆర్థిక సహకార సంబంధాలను భారత ప్రభుత్వం రద్దు చేసుకోవాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది.

గాజాపై దాడులకు సూత్రధారి ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రికి భారత ఆతిథ్యాన్ని ఖండించిన విజయన్

తిరువనంతపురం : భారత్‌లో ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మాట్రిచ్ పర్యటనను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా విమర్శించారు. స్మాట్రిచ్‌కు ఆతిథ్యం ఇవ్వాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విజయన్ తప్పుపట్టారు. ఈ మేరకు ఎక్స్‌లో మంగళవారం ఒక పోస్టు చేశారు. ప్రస్తుతం గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న క్రూరమైన దాడులకు, గాజాను పూర్తిగా ఆక్రమించాలనే విస్తరణవాద ఎంజెడాకు సూత్రధారి బెజలెల్ స్మాట్రిచ్ అని విమర్శించారు.

గాజాలో మారణహోమం జరుగుతున్న ప్రస్తుత సమయంలో నెతన్యాహు పాలన ప్రతినిధులతో భారత్ ఒప్పందాలు కుదుర్చుకోవడం పాలస్తీనాతో కలిగివున్న చారిత్రాత్మక సంఘీభావానికి ద్రోహంచేయడం తప్ప మరొకటి కాదని విజయన్ పేర్కొన్నారు. పాలస్తీనా సమస్యకు న్యాయమైన, శాశ్వత పరిష్కారం లేకుండానే ఇజ్రాయిల్‌తో సైనిక భద్రత, ఆర్థిక సంబంధాలను కొనసాగించడం శోచనీయమని విజయన్ విమర్శించారు.

నిర్మలా సీతారామన్‌తో మంత్రి చర్చలు

మూడు రోజుల పర్యటన కోసం సోమవారం భారత్‌కు తన ప్రతినిధి బృందంతో సహా బెజలెల్ స్మాట్రిచ్ చేరుకున్న సంగతి తెలిసిందే. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చలు జరిపిన తరువాత ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంపై భారత్– ఇజ్రాయిల్ సంతకాలు చేశాయి. మంగళవారం ముంబయిలో స్మాట్రిచ్ సందర్శించారు. ఇంగ్లాండ్‌తో సహా అనేక పాశ్చాత్య దేశాలు స్మాట్రిచ్‌పై ప్రయాణ నిషేధం విధించినా భారత్ ఆయనకు ఆతిథ్యమివ్వడాన్ని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

కల్లోల నేపాల్

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించింది. తాజా పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా వుండి, దేశ ఐక్యతను, సామాజిక సామరస్యతను కాపాడాలని కోరింది. అరుదైన రీతిలో నేపాల్ ఆర్మీ, ఇతర భద్రతా సంస్థల చీఫ్‌లు సంయుక్తంగా ప్రజలను సంయమనం పాటించాలంటూ విజ్ఞప్తి చేశారు. జాతీయ ఆస్తులను కాపాడుకోవాలని కోరారు. ఈ ప్రకటనపై ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్డెల్, చీఫ్ సెక్రటరీ ఏక్‌నారాయణ్, హోం కార్యదర్శి, సాయుధ పోలీసు బలగాల చీఫ్ ప్రభృతులు సంతకాలు చేశారు.

చర్చలొక్కటే పరిష్కారం : అధ్యక్షుడు

దేశంలో తిరిగి పరిస్థితులను చక్కబెట్టాలంటే, శాంతి భద్రతల వ్యవస్థను పునరుద్ధరించాలంటే చర్చలు ఒక్కటే పరిష్కార మార్గమని అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడల్ పేర్కొన్నారు. ఆందోళనకారులను చర్చలకు రావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. దేశం చాలా క్లిష్టపరిస్థితుల్లో వుందని, దీన్నుండి బయటపడేందుకు, శాంతియుత పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు చర్చలకు సహకరించి ముందుకు రావాల్సిందిగా ఆయన కోరారు.

డిప్యూటీ ప్రధానిని నడిరోడ్డుపై లాక్కెళుతూ...

నేపాల్ డిప్యూటీ ప్రధాని, ఆర్థికమంత్రి విష్ణుప్రసాద్ పౌడల్‌పై నిరసనకారులు చేయిచేసుకున్నారు. ఆయన బట్టలు కూడా ఊడదీసి కొంతమంది వ్యక్తులు ఆయన కాళ్లూ, చేతులు పట్టుకుని ఈడ్చుకుని వెళుతున్న వీడియోలు బయటకు వచ్చాయి. మాజీ మంత్రి ఏక్‌నాథ్ ఢకాల్‌ను కూడా అలాగే బట్టలూడదీసి వీధుల్లో ఈడ్చుకువెళ్లారు.

విదేశాంగమంత్రి నిర్బంధం

పాలక సంకీర్ణంలో భాగస్వామి అయిన నేపాలీ కాంగ్రెస్ నేత షేర్ బహదూర్ దేబా, ఆయన భార్య, ప్రస్తుత విదేశాంగ మంత్రి అర్జు రాణా దేబాలపై వారి నివాసంలోనే దాడి జరిగింది. వారిని ఆందోళనకారులు తొలుత తమ కస్టడీలో అట్టిపెట్టుకున్నారు. ఇంటిని ధ్వంసం చేశారు. తర్వాత మండుతున్న ఇంటి నుండి మంత్రిని తరలించారు.

పలువురు నేతల ఇళ్లకు నిప్పు

అంతకుముందు ఉదయం లలిత్‌పూర్‌లోని నేపాలీ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి ఆందోళనకారులు నిప్పంటించారు. దీంతో ప్రధాని వెంటనే అఖిలపక్షాన్ని ఏర్పాటు చేశారు. బాల్‌కోట్‌లోని ప్రధాని నివాసానికి, అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడల్, హోం మంత్రి రమేష్ లేఖక్‌ల నివాసాలకు కూడా ఆందోళనకారులు నిప్పంటించారు.

మాజీ ప్రధాని భార్య మృతి

నేపాల్ మాజీ ప్రధాని జాలానాథ్ ఖనాల్ భార్య రాజ్య లక్ష్మి చిత్రాకర్ మరణించారు. వారి ఇంటికి ఆందోళనకారులు నిప్పంటించడంతో ఈ దారుణం చోటు చేసుకుంది.

విమానాలు రద్దు

దేశంలో అనూహ్యమైన పరిస్థితులు, భద్రతాపరమైన ఆందోళనలు నెలకొన్నందున ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానాలు రద్దయ్యాయని ఖాట్మండు పోస్ట్ పేర్కొంది. ఢిల్లీ, ఖాట్మండుల మధ్య అన్ని విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలు ప్రకటించాయి. విమానాల రద్దుతో పలువురు భారతీయులు నేపాల్‌లో చిక్కుకుపోయారు. భారత్, నేపాల్ సరిహద్దు పొడవునా భద్రతను కట్టుదిట్టం చేశారు.

భారతీయులకు సూచనలు

నేపాల్‌లోని భారతీయులు అప్రమత్తంగా, జాగ్రత్తగా వుండాల్సిందిగా భారత ప్రభుత్వం కోరింది. నేపాల్ అధికారులు జారీ చేసే మార్గదర్శకాలకు కట్టుబడి వుండాల్సిందిగా సూచించింది. నేపాల్‌లోని భారత జాతీయులకు ఇండియన్ ఎంబసీ ఎమర్జెన్సీ నెంబర్లు జారీ చేసింది.

నేపాల్‌లో అల్లర్ల వెనుక మాజీ రాజు?

ఖాట్మండు : నేపాల్‌లో తాజా అల్లర్ల వెనుక మాజీ రాజు హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2008లో రాచరికం రద్దు చేసే సమయానికి నేపాల్ చివరి రాజుగా జ్ఞానేంద్ర షా ఉన్నారు. ఆయన ప్రస్తుతం ఖాట్మండులో ఒక ప్రైవేటు పౌరుడిగా నివసిస్తున్నారు. రాజా మాత రత్న మునుపటి రాజభవన సముదాయం మహేంద్ర మంజిల్‌లోనే నివాసం ఉంటున్నారు. రాజకుటుంబంలో మరికొంత సభ్యులు విదేశాల్లో ఉంటున్నారు. జ్ఞానేంద్ర మార్చిలోనే పోఖారా నుంచి ఖాట్మండుకు తిరిగి వచ్చారు. నేపాల్‌లో రాచరికం పునరుద్ధరించాలని, హిందూ రాజ్యంగా మార్చాలని అప్పట్లో ఆయన మద్దతుదారులు ఆందోళన చేశారు. ప్రధాని కెపి శర్మ ఓలి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజభవనంలో ప్రవేశించడానికి కొందరు అప్పట్లో ప్రయత్నించగా, పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు మరణించగా, పలువురు గాయపడ్డారు. మేలోనూ రాజరికానికి అనుకూలంగా ప్రదర్శనలు జరిగాయి. మాజీరాజు జ్ఞానేంద్ర ఆందోళనలను ప్రోత్సహిస్తున్నారని, అల్లర్ల వెనుక ఆయన ఉన్నారని చెబుతున్నారు. అమెరికా ప్రోత్సాహం కూడా ఈ అల్లర్లకు కారణమని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

'అన్నదాత పోరు'పై నిర్బంధం

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, వైసిపి యువజన విభాగం నాయకులు స్వరూప్, ఆమదాలవలసలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, పలాసలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్‌తో పాటు పలువురు ద్వితీయ శ్రేణి నాయకులను హౌస్ అరెస్టు చేశారు. విజయనగరం జిల్లా చీపురపల్లిలో వైసిపి కార్యాలయం నుంచి ఆర్‌డిఓ కార్యాలయం వరకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు ర్యాలీ చేపట్టారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికి వారిని నెట్టుకుంటూ వైసిపి నేతలు ముందుకు సాగారు. మూడు రోడ్ల కూడలి వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుంటూ ఆర్‌డిఓ కార్యాలయం వద్దకు వెళ్లారు. అనంతరం ఆర్‌డిఓ ఆశయ్యకు వినతిపత్రం అందజేశారు. బొబ్బిలిలో ర్యాలీకి అనుమతి లేదని, 15 మంది మాత్రమే ఆర్‌డిఓ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యేలు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య, మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌ను డిఎస్‌పి భవ్యరెడ్డి కోరారు. తాము శాంతియుతంగా ర్యాలీ చేస్తామని చెప్పినప్పటికీ పోలీసులు అంగీకరించలేదు. చివరకు 15మంది ఆర్‌డిఓ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. పార్వతీపురం, పాలకొండలో ఆర్‌డిఓలకు వినతిపత్రాలు అందజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఆర్‌డిఓ కేంద్రాల వద్ద నిరసన తెలిపారు. రాజమహేంద్రవరంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను పోలీసులు గృహనిర్బంధం చేశారు. వైసిపి శ్రేణులు చేరుకోవడంతో పోలీసులు వెనుదిరిగారు. దీంతో ఆయన నిరసనలో పాల్గొన్నారు.నెల్లూరులో విఆర్‌సి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. యూరియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలో నిరసన తెలిపారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో వందలాది మంది రైతులు, వైసిపి కార్యకర్తలు ర్యాలీగా ధర్నా చౌక్ వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలో వైసిపి కార్యాలయం నుంచి ఆర్‌డిఓ కార్యాలయానికి ర్యాలీ నిర్వహించారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పూర్తిగా విఫలం చెందారని, మంత్రి పదవికి ఆయన రాజీనామా చేయాలని కర్నూలు జిల్లా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి డిమాండ్ చేశారు. ఉమ్మడి అనంతపురంలో నిరసన తెలిపారు. అనంతపురంలో ప్రభుత్వం ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్ క్లాక్ మీదుగా ఆర్‌డిఓ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఏలూరు జిల్లా నూజివీడులో వైసిపి శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మాజీ ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ రహదారిపైనే బైఠాయించి నిరసన తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా వ్యాపంగా ఆర్‌డిఓలకు వినతిపత్రాలు అందజేశారు.

ఉల్లి కొనుగోలుకు ని'బంధనాలు'

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించగా 12 మంది చిన్న వ్యాపారులు మాత్రమే కొన్నారు. దీంతో, నిల్వలు అలాగే ఉండిపోయాయి. 2017లో ఉల్లి ధరలు పడిపోయినప్పుడు అప్పటి టిడిపి ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించింది. ఆ మొత్తాన్ని ఇప్పటి వరకూ కూడా రైతుల ఖాతాల్లో జమ చేయలేదు. రూ.5 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో, ఇప్పుడు చెబుతున్న బోనస్ కూడా జమ చేస్తుందో? లేదో? అని రైతులు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే కర్నూలు మార్కెట్‌లో ఉల్లి ధర భారీగా పడిపోయింది. గత సెప్టెంబర్‌లో అత్యధికంగా క్వింటాలు ఉల్లి రూ.4,389 పలికింది. ఈ సెప్టెంబర్‌లో ఇప్పటి వరకూ అత్యధికంగా రూ.1,359 మాత్రమే లభించింది. కనిష్ట ధర క్వింటా రూ.100 మాత్రమే పలికింది.

మోసం చేయకుండా బోనస్ ఇవ్వాలి

బోనస్ జమ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇ-క్రాప్ బుకింగ్ కాని వారికి బోనస్ ఇవ్వబోమని చెబుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి రైతులను బలి చేయడం సమంజసం కాదు. ప్రభుత్వం ఇస్తామని చెబుతున్న రూ.1,200 ధర ఏ మాత్రమూ గిట్టుబాటు కావడం లేదు. రైతుకు ఎకరా ఒక్కంటికు రూ.50 వేలు, రూ.60 వేలు నష్టపోతున్నారు. ప్రభుత్వం పునరాలోచించి క్వింటాలుకు రూ.3 వేలు ఇవ్వాలి. 2017లో బకాయి ఉన్న బోనస్ రూ.5 కోట్లు వెంటనే చెల్లించాలి. ఈ సారైనా మోసం చేయకుండా రైతుల ఖాతాల్లో వెంటనే బోనస్ జమ చేయాలి.

– జి.రామకృష్ణ, ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి

జీవన సౌరభం

ఏ సమస్యనైనా ఎదుర్కొనే మానసిక సామర్థ్యం అలవర్చుకోవాలి. అప్పుడు సమస్యలన్నీ చిన్నవిగా కనిపిస్తాయి.

మీ కోసం

పిల్లలకు కాల్షియం సంవృద్ధిగా అందాలంటే ప్రతిరోజూ ఉదయం అర చెంచా, సాయంత్రం అర చెంచా నువ్వులను నమిలి తినేలా అలవాటు చేయాలి. నువ్వుండలు తిన్నా మంచిదే.



అనగనగా ఒక చిన్నోడు



అనగనగా ఒక చిన్నోడు
అమాయకంగా చూస్తాడు
అల్లరి చేష్టలు చేస్తాడు
ఆపై దెబ్బలు తింటాడు

స్కూలంటే వద్దంటాడు
ఆటలకు సై అంటాడు
చిరుతిల్లెన్నో తింటాడు
తింగర వేషాలేస్తాడు

నాన్న ముందు భయపడతాడు
క్రమశిక్షణగా ఉంటాడు
అమ్మను కాకా పడతాడు
అన్నీ సాధించుకుంటాడు

ఎక్కాలు రావంటాడు
లెక్కలు అంటే పరిగెడతాడు

టీచరు బెత్తం చూపగానే
గజగజ వణికి పోతాడు

చెప్పిన మాట వింటాననంటూ
చక్కగ చదువు కుంటాననంటూ

అల్లరి అసలే చేయనంటూ
ఏడుపు లంకించేస్తాడు.


పేట యుగంధర్,
వెదురుకుప్పం,
949257 17321.

నీడను కనిపెట్టండి



పిల్లలూ, ఇక్కడ కొన్ని జంతువులు ఉన్నాయి కదా! పక్కనే వాటి నీడలు గజిబిజిగా ఇచ్చాం. ఏ నీడ, ఏ జంతువుదో కనిపెట్టండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ





పి.ప్రగతి,
8వ తరగతి,
తిక్కవరం పబ్లిక్ స్కూల్,
పార్వతీపురం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ప్రమాదంలో సముద్ర జీవజాతులు..

పర్యావరణాన్ని అశ్రద్ధ చేస్తే ఎంతటి విపరీతాలు వస్తాయో అనడానికి మన కళ్ల ముందు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. మానవాళి మనుగడకే కాదు, భూచరాలు, ఉభయచరాలు, జలచరాలపై కూడా ఈ ప్రభావం తీవ్రస్థాయిలో ఉంటుందనేది ఎప్పటికప్పుడు నిరూపితమౌతూనే ఉంటుంది. తాజాగా మన రాష్ట్ర తీరప్రాంతాల్లో 'ద సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సిఎంఎఫ్ఆర్ఐ) నిర్వహించిన సర్వే మరోసారి ఆ విషయాన్ని రుజువుచేసినట్లు ప్రముఖ వార్తాసంస్థ 'ద హిందూ'లో ప్రచురితమైంది. ఈ సర్వే ప్రకారం ఆంధ్రా తీరంలో వెయ్యికి పైగా(1,275) సముద్ర జంతు, వృక్ష జాతులను గుర్తించారు. అయితే వీటిలో అనేక జాతులు తీవ్ర ముప్పులో ఉన్నాయని సర్వే స్పష్టం చేసింది.



భావనపాడు(శ్రీకాకుళం), భీమునిపట్నం(విశాఖ), అంతర్వేదిపాలెం (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ) ప్రాంతాలను సిఎంఎఫ్ఆర్ఐ పరిశీలన కోసం తీసుకుంది. ఆ ప్రదేశాల్లో అందుబాటులో ఉన్న సముద్ర/జీవ వనరులు ఎంత విలువకి చెందుతాయో అంచనా వేసే లక్ష్యంతో పనిచేస్తోంది. అయితే భావనపాడు, అంతర్వేదిపాలెంలో ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది.

సముద్ర జీవవైవిధ్యంపై రెండేళ్ల కాల పరిమితితో ఏపి స్టేట్ బయోడైవర్సిటీ బోర్డ్(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య మండలి)(ఎపిఎస్‌బిబి) నిధులతో ఈ పరిశోధనా ప్రాజెక్టు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విశాఖ సిఎంఎఫ్ఆర్ఐ, 2024 జనవరి 24 నుండి 2025 జనవరి 23 మధ్య కాలంలో తీరప్రాంతంలో 1275 రకాల సముద్రవృక్షాలు, జంతు జాతులను గుర్తించింది. ఆ జాతుల్లో 14 వర్గీకరణ సమూహాలకు చెందిన 456 వంశాలు ఉన్నాయి. సుమారు 290 కుటుంబాలు 98 వర్గాలకు చెందినవిగా గుర్తించారు. అధ్యయనం ఇంకా పూర్తికానందున ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

సిఎంఎఫ్ఆర్ఐ నివేదిక ప్రకారం అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సంఘం(ఐయుసిఎన్) వర్గీకరణలో 74 జాతులు అత్యంత సంక్షోభంలో ఉన్నాయి. అంటే అవి మనుగడ సాగించే వీలుకాని ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నట్లు గుర్తించారు. అలాగే 2022 భారత వన్యప్రాణి సంరక్షణ చట్టంలోని షెడ్యూల్-1 కింద, వాటిల్లో 46 జాతులను అంతరించిపోతున్న



వన్యవృక్షాలు, వన్య ప్రాణుల అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందం(సిఐటిఇఎస్)లో నమోదుచేశారు. ఇంకా నాలుగు వర్గీకరణ గుంపుల నుండి 35 జాతులు రక్షించబడినట్లు తెలిపారు.

ఎపిఎస్‌బిబి ఛైర్మన్ ఎన్.విజయ్‌కుమార్ ఈ ప్రాజెక్టు గురించి ఇలా వివరించారు. 'సముద్ర జీవ వైవిధ్యంపై ప్రభావం చూపుతున్న మానవులు చేస్తున్న కీలక పనులను గుర్తించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ అధ్యయనంలో వేటకి సంబంధం లేని ఎన్నో జీవజాతులు మత్స్యకారుల వలలో చిక్కుకుంటున్నాయని తేలింది. దీంతో కొన్ని అరుదైన సముద్ర జీవజాతులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇంకా ప్లాస్టిక్ కాలుష్యం, గోస్ట్ గియర్ చిక్కుకోవడం, అక్రమ గవ్వల వ్యాపారం వంటివి కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

ఈ సర్వే ప్రకారం, సిఎంఎఫ్ఆర్ఐ ఆంధ్రా తీరం వెంబడి తీర, సముద్ర జీవవైవిధ్యంపై బయో ఇన్వెంటరీ(జీవ వనరుల జాబితా) తయారీతో పాటు డాక్యుమెంటేషన్‌ని సిద్ధం చేసింది. దీనివల్ల పర్యావరణ వ్యవస్థలని సముచితంగా ఎలా ఉపయోగించుకోవాలో అనేదానిపై స్పష్టత వస్తుంది. అలాగే విలువైన జీవ వనరుల స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది' అని విజయ్‌కుమార్ చెప్పారు.

మన రాష్ట్రానికి సుమారు 1,053 కిలోమీటర్ల తీర రేఖ ఉంది. ఈ ప్రాంతం ఖండాంతర షెల్ఫ్(సముద్ర గర్భంలో ఉన్న ఒక అంచు. ఇది నిస్సారమైన నీటితో కప్పబడి ఉంటుంది. తీరం నుండి లోతైన సముద్రం వైపు వాలుగా ఉంటుంది. ఇది తీరప్రాంతం నుండి ఖండపు అంచు వరకు విస్తరించి, వివిధ రకాల సముద్ర జీవరాశులకు, సహజ వనరులకు ఆవాసంగా ఉంటుంది) గుండా విస్తరించి, గొప్ప పర్యావరణ కీలకమైన సముద్ర జీవఆవాసాలతో నిండిపోయింది. దాదాపు 33 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతంలో బురదనేలలు, నదీముఖ ద్వారాలు, క్రీక్‌లు, ఇసుక బీచ్‌లు, మడ అడవులు, చిత్తడి నేలలు, సముద్ర గడ్డి పడకలు, రాతి బీచ్‌లు ఉన్నాయి. ఈ ప్రదేశాలు అపారమైన సముద్ర వృక్షాలు, జంతువుల ఆవాసాలకు కేంద్రంగా ఉన్నాయి.

సిఎంఎఫ్ఆర్ఐ పరిశోధన ప్రకారం, జాతుల వైవిధ్యంలో అత్యధికంగా 54 శాతం ఫిన్‌ఫిష్‌లు ఉన్నట్లు గుర్తించారు. వాటి తరువాత స్థానంలో 24 శాతం మొలస్కులు ఉన్నాయి. తీరప్రాంతంలో గుర్తించిన నాలుగురకాల సముద్ర తాబేళ్లు ఆలివ్ రిడ్లీ, గ్రీన్స్, హాక్స్‌బిల్, లెదర్‌బ్యాక్‌లో ఒక జాతి అత్యంత సంక్షోభంలో ఉందని సర్వే స్పష్టం చేసింది.

సముద్ర క్షీరదాలు

తిమింగలాలు, డాల్ఫిన్లు, ఫిన్‌లెస్ పోర్పోయిస్‌లు సహా మొత్తం 16 జాతుల సముద్ర క్షీరదాలను డాక్యుమెంటేషన్‌లో చేర్చారు. వీటిలో దంతాల తిమింగలాలు, డాల్ఫిన్లు మొత్తంగా 10 జాతులు అత్యధిక వైవిధ్యాన్ని చూపించాయి. అలాగే 16 నిజమైన మడ అడవుల జాతులను నమోదుచేశారు. ఇంకా ఈ అధ్యయనంలో 23 జెల్లీ ఫిష్ జాతులను గుర్తించారు. వీటిలో భారత్, పసిఫిక్ మహాసముద్రంలోని ఉష్ణమండల తేమతో కూడిన జలాల్లో కనిపించే రోఫిలేమీ నోమాడికా అనే రకం మొదటిసారి భారత్ జలాల్లో గుర్తించారు.

- జ్యోతిర్మయి



అలలపై పూల పడవలా ... 'కన్యాకుమారి'



అభిప్రాయం

యువ దర్శకుడు అట్టాడ సృజన్ ఆవిష్కరించిన 'కన్యాకుమారి' సినిమా కథాపరంగానూ, టేకింగ్ పద్ధతిలోనూ కమనీయంగా ఉంది. వ్యవసాయదారుగా పల్లెలోనే జీవితాన్ని సార్థకం చేసుకోవాలనే ఓ యువకుడు... ఇంజనీరై పెద్ద నగరంలో మంచి ఉద్యోగంలో స్థిరపడాలని కలలుగనే ఓ అందమైన అమ్మాయి ... వీళ్ళిద్దరి మధ్య ప్రేమ ఏ మలుపులు తిరిగిందో, ఏ సమస్యలనెదుర్కుందో, చెప్పడమే ఈ సినిమా కథ. ఒక చిన్న విత్తనం నెమ్మదిగా నేల పొరలను తొలుచుకుని వచ్చి మొలకలా మొదలైనట్టు.. చీడపీడల నుంచి బయటపడి కోతకెదిగిన పచ్చని పంట చేను గాలితరగల్లో కెరటాలేసినట్టు నడిచింది కథనం. ప్రేమనూ.. వ్యవసాయాన్నీ సరిపోల్చి, ఒక అందమైన కవితలా నడిపిన దర్శకుడు సృజన్ ప్రతిభ ప్రశంసనీయం. కోరిక విత్తనమనీ, ప్రేమికుడు ఎండిన మడిసెక్క లాటివాడని, అమ్మాయి చుట్టూ తిరగడం దుక్కి అనీ, ప్రేమను ప్రకటించడం విత్తు నాటడమని, ఆటంకాల చీడపీడలను వదిలించుకుని ప్రేమపంటను దక్కించుకోవాలనీ, శ్రీకాకుళం పల్లెటూరి అందాల మధ్య చక్కని స్క్రీన్‌ప్లేతో అందమైన మెటఫర్‌గా ప్రేక్షకుల్ని కుర్చీల్లో కదలకుండా చేశాడు. విరుద్ధ ఆశయాలు, లక్ష్యాలు గల యువతీయువకుల నడుమ ప్రేమను చిగురింపజేసి, వారెలా ప్రేమను సఫలం చేసుకున్నారో తెర మీద ఒక దృశ్యకావ్యంలా చూపించాడు.

శబ్దాల హోరు లేదు : గుండెలవిసిపోయే శబ్దాల హోరు, హడావుడి, నటీనటుల అతి హావభావాలు, ఆర్భాటాలు ఈ సినిమాలో లేవు. వేషభాషల పటాటోపం లేదు, వందలాదిమందిని ఒంటిచేత్తో తుక్కు రేగగొట్టే ఫైటింగులసలే లేవు. పొలాలకు దూరమైపోతున్న యువత వ్యవసాయంతో సస్యశ్యామలం చేయాలనే పిలుపుందీ కథలో. ఆడపిల్లలని వారి చదువును అలక్ష్యం చేయకుండా వారి అస్థిత్వాన్ని గౌరవించి ప్రోత్సహిస్తే వారేదైనా సాధించగలరనే సందేశముందీ ప్రేమకథలో. ఇంకా ఒక రైతుభాషలో చెప్పాలంటే - అన్ని సినిమాల్లాటిది కాదిది. ఇన్నాళ్ళూ మనం చూసిన సిన్మాలు 'ముప్పొంకాయలు, పుప్పొంకాయలు వంటివైతే, ఈ సినిమా సారవంతమైన నేలలో సహజంగా పండిన 'ఆగాకరకాయ'లాటిది. ముప్పొంకాయ ఎప్పుడైనా దొరుకుతాది. ఆగాకర కాయైతే సీజన్‌లో తప్ప దొరకదు.

చక్కటి సంభాషణలు : వినసొంపైన సంగీతం, చక్కని సంభాషణలు, పాయసంలో జీడిపలుకుల్లా అక్కడక్కడా నవ్వులు కురిపించే చెణుకులు, క్రమంగా హృదయాన్ని పట్టి కుదిపి కళ్ళను చెమరింపజేసే సన్నివేశాలతో సినిమా ఆద్యంతమూ అలరించింది. ముఖ్యంగా కథానాయకి 'గీత్ షైనీ' నటన ఈ సినిమాకి ప్రత్యేకం. సంభాషణలు పలకడంలో, ముఖంలో భావాలు పలికించడంలో పరిణితి ముచ్చటగొలుపుతుంది. కథానాయకుడు 'శ్రీచరణ్' ప్రశంసనీయమైన నటనను ప్రదర్శించాడు. ప్రతి నటుడూ తమ పాత్రలకు న్యాయం చేశారు. అన్నింటికీ మించి కథాకథనం హృద్యంగా సాగింది. దర్శకుడి ప్రతిభ ప్రతి సీన్‌లోనూ కన్పించింది. పార్వతీపురం స్నేహకళాసాహితి మిత్రులు, కవులు పక్కి రవీంద్రనాథ్, చింతా అప్పలనాయుడు, శ్రీకాకుళ సాహితి చింతాడ తిరుమలరావు... 'అవకాశం లేకగానీ ఉంటే దుల్లగొట్టి దుమ్మురేపీగల్రు' అనే నమ్మకం కలిగించారు.

ఈ సినిమా చూస్తున్నంతసేపూ కార్తీకమాసపు వెన్నెల్లో మా నాగావళి నదిపై ఓడలో కూర్చుని అలా అలా హాయిగా జలవిహారం చేసే అనుభూతి కలిగింది నాకు. కూర్చున్న చోటునుంచి ప్రేక్షకుడ్ని లేవనీయకుండా, తెరమీంచి కన్ను తిప్పకుండా చేయడం కంటే ఏ దర్శకుడికైనా సాధించాల్సిన విజయమింకేముంటుంది?

- గంటేడ గౌరునాయుడు

టీమిండియాకు తొలి పరీక్ష

- నేడు యుఎఇతో ఢీ
- రాత్రి 8.00గం॥లకు
- ఆసియాకప్ క్రికెట్ టోర్నీ



దుబాయ్: ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో భారతజట్టు తొలి పరీక్షను ఎదుర్కోనుంది. బుధవారం జరిగే గ్రూప్-ఎ తొలి లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు ఆతిథ్య యుఎఇతో తలపడనుంది. టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న టీమిండియా.. ఈ టైటిల్‌ను రికార్డుస్థాయిలో 8సార్లు చేజిక్కించుకొని డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. ఆసియా ఖండంలోని 8జట్ల మధ్య జరిగే ఈ టోర్నమెంట్ మంగళవారం ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌తో ప్రారంభమైంది. టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పిన నేపథ్యంలో యువ క్రికెటర్లపైనే అందరి ఆశలున్నాయి. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా.. ఆతిథ్య యుఎఇను ఏమాత్రం తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. సూపర్-4 బెర్త్ దక్కించుకోవాలంటే తొలి మ్యాచ్‌నుంచి విజయాలను నమోదు చేసుకోవాల్సి ఉంది. భారత్ పాకిస్తాన్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్న నేపథ్యంలో ఈ రెండుజట్ల మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ ఆదివారం జరగనుంది. ఇక పాకిస్తాన్ జట్టులో బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ లేకుండా ఈ టోర్నీ బరిలో దిగింది. స్టార్ బౌలర్ షాహిన్ అఫ్రిదిపై భారీ ఆశలతో ఆ జట్టు బరిలోకి దిగుతోంది.

జట్లు(అంచనా)...

ఇండియా: సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), శుభ్‌మన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, రింకు సింగ్, హార్దిక్, జితేశ్ శర్మ(వికెట్ కీపర్), అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, బుమ్రా, వరుణ్ చక్రవర్తి.

యుఎఇ: మహ్మద్ వాసీమ్(కెప్టెన్), ఆలీషా, రాహుల్ చోప్రా(వికెట్ కీపర్), ఆసిఫ్ ఖాన్, మహ్మద్ జుహైబ్, కౌశిక్, ఫారూక్, ఆర్యన్ శర్మ, ధృవ్ పరాషార్, జునైద్, హైదర్ అలీ.

ఆదుకున్న సెద్ధికుల్లా, అజ్మతుల్లా

- హాంకాంగ్‌పై ఆఫ్ఘన్ గెలుపు



అబుదాబి: ఆసియాకప్-2025 ఆఫ్ఘనిస్తాన్ బోణీ కొట్టింది. హాంకాంగ్‌తో మంగళవారం జరిగిన గ్రూప్-బి తొలి లీగ్ మ్యాచ్‌లో ఆఫ్ఘన్ జట్టు 94 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత ఓపెనర్ సెద్ధికుల్లా అటల్(73), అజ్మతుల్లా(53) అర్ధసెంచరీలకి తోడు నబీ(33) బ్యాటింగ్‌లో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 188పరుగులు చేసింది. గుర్బాజ్(8), ఇబ్రహీమ్(1), గుల్బద్దిన్(5), కరీమ్(2) నిరాశపరిచారు. హాంకాంగ్ బౌలర్లు శుక్లా, కించిత్ షాకు రెండేసి, ఇక్బాల్, ఈషన్ ఖాన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. భారీ ఛేదనలో హాంకాంగ్ జట్టు నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 9 వికెట్ల నష్టానికి 94పరుగులే చేసి ఓటమిపాలైంది.

వాళ్ల కోసం సినిమాలు తీయలేదు



కేంద్ర ప్రభుత్వం రెండు నెలల క్రితం జాతీయ చలన చిత్ర అవార్డులు ప్రకటించింది. జవాన్, 12వ ఫెయిల్, సామ్ బహదూర్, పార్కింగ్, బేబి, బలగం, హనుమాన్.. ఇలా పలు సినిమాలకు వివిధ కేటగిరీల్లో పురస్కారాలు వరించాయి. అయితే రూ.150 కోట్లకిపైగా కొల్లగొట్టిన మలయాళ సినిమా 'ఆడుజీవితం సినిమా'కి ఏ అవార్డు రాలేదు. 'ఆడుజీవితం' నవల ఆధారంగా దర్శకుడు బ్లెస్సీ ఈ సినిమాని తెరకెక్కించారు. ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించారు. ప్రేక్షకుల హృదయాలను కదిలించిన ఈ సినిమాకు జాతీయ అవార్డు రాకపోవడంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. తాజాగా ఈ వ్యవహారంపై పృథ్వీరాజ్ సుకుమారన్ స్పందించారు. 'సినిమా అనేది ప్రేక్షకుల కోసం తీస్తాం. జ్యూరీ కోసమో, మార్కులిచ్చే పదిమంది కోసమో సినిమా తీయం. అలాగే కేవలం అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో ప్రదర్శితమయ్యేందుకే సినిమాలు చిత్రీకరించం. అవార్డులకు.. వాటి విలువ వాటికి ఉండొచ్చు. కానీ అంతిమంగా ప్రేక్షకుల మనసు గెలుచుకోవడం ముఖ్యం. టికెట్ కొని థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకులు సినిమాను ఆస్వాదించగలగాలి. వాళ్లంతా 'ఆడుజీవితా'న్ని ఆస్వాదించారు, ఆదరించారు. అదే మాకు గొప్ప అవార్డు. అందుకు నేను సంతోషంగా ఉన్నాను' అన్నారు. 'ఆడు జీవితం' చిత్రం 6 'కేరళ స్టేట్ ఫిలిం అవార్డులు' సాధించింది. జాతీయ అవార్డు కోసం 14 కేటగిరీల్లో పోటీపడినప్పటికీ ఒక్క పురస్కారం కూడా అందుకోలేదు.

'ఛాంపియన్' హీరోయిన్

యువ నటుడు రోషన్ ప్రస్తుతం 'ఛాంపియన్' సినిమా చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ చిత్రంలో నటిస్తున్న హీరోయిన్‌ని చిత్రబృందం ప్రకటించింది. మలయాళ నటి అనస్వర రాజన్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా చంద్రకళ పాత్రలో నటిస్తున్నారు. ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ చిత్రానికి ఆర్. మాధీ సినిమాటోగ్రఫీ అందించారు. మిక్కీ జె. మేయర్ సంగీతం సమకూర్చారు. జాతీయ అవార్డు గ్రహీత. తోట తరణి కళాదర్శకత్వం వహిస్తున్నారు..





జైపూర్ గోల్డెన్ విక్టరీ

- ప్రొ కబడ్డీ సీజన్-12

విశాఖపట్నం: ప్రొ కబడ్డీ సీజన్-12 పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో గుజరాత్ జెయింట్స్‌తో మంగళవారం జరిగిన ఉత్కంఠపోరులో జైపూర్ పింక్ ప్యాంథర్స్ జట్టు గోల్డెన్ రైడ్‌తో విజయం సాధించింది. నిర్ణీత సమయం ముగిసేసరికి ఇరుజట్లు 30-30పాయింట్లతో సమంగా నిలవడంతో మ్యాచ్ టై అయ్యింది. ఫలితం కోసం టైబ్రేకర్‌కు వెళ్లగా టైబ్రేకర్‌లోనూ ఇరుజట్లు 5-5పాయింట్లతో సమంగా నిలిచాయి. గోల్డెన్ రైడ్‌లో జైపూర్ ఒక పాయింట్ సాధించి గెలిచింది. చివర్లో జైపూర్ వరుసగా పాయింట్లు సాధించి మ్యాచ్‌ను టై చేసుకుంది. అంతముందు జరిగిన తొలి మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ జట్టు 45-34పాయింట్ల తేడాతో బెంగాల్ వారియర్స్‌ను చిత్తుచేసింది. ఈ గెలుపుతో జైపూర్ జట్టు పాయింట్ల పట్టికలో 6వ స్థానానికి ఎగబాకింది.

ప్రొ కబడ్డీలో నేడు...

యు ముంబ × తెలుగు టైటాన్స్(రాత్రి 8.00గం॥లకు)

యుపి యోధాస్ × పుణేరి పల్టన్స్(రాత్రి 9.00గం॥లకు)

గుకేశ్‌కు షాకిచ్చిన యువ గ్రాండ్‌మాస్టర్



న్యూఢిల్లీ: గత ఏడాది ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన 18ఏళ్ల దొమ్మరాజు గుకేశ్‌కు ఈ ఏడాది కలిసి రావడం లేదు. తాజాగా జరిగిన ఫిడే గ్రాండ్ స్విస్ 2025లో భారత చెస్ స్టార్, ప్రపంచ ఛాంపియన్ గుకేశ్‌ను, అమెరికా గ్రాండ్‌మాస్టర్ అభిమన్యు మిశ్రా ఓడించాడు. మిశ్రా 61 ఎత్తుల్లో ఈ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఇటీవల ఉజ్బెకిస్తాన్‌కు చెందిన 16ఏళ్ల నొడిర్బెక్ అబ్దుసత్తోరోవ్ చేతిలో గుకేశ్ ఓటమిపాలయ్యాడు. ఇక ఆర్.ప్రజ్ఞానంద జర్మనీకి చెందిన మథియాస్ బ్లూబామ్ చేతిలో పరాజయాన్ని చవిచూశాడు. అతడు 55 ఎత్తుల్లో ప్రజ్ఞానందపై విజయం సాధించాడు.

అహ్మదాబాద్‌లో టి20 ప్రపంచకప్ ఫైనల్

ముంబయి: ఐసిసి టి20 ప్రపంచకప్-2026 ఆతిథ్య హక్కులు భారత్, శ్రీలంకలకు దక్కాయి. ఈ క్రమంలో టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనున్నట్లు సమాచారం. 2023 ఐసిసి వన్డే ప్రపంచకప్ ఫైనల్ కూడా ఇదే మైదానంలో జరిగింది. ఒకవేళ పాకిస్తాన్ టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు ప్రవేశిస్తే మాత్రం టైటిల్ సంగ్రామం కొలంబోలో జరగనుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ టోర్నీలో పాకిస్తాన్ ఆడే మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే జరగనున్నాయి. 2026 టి20 ప్రపంచకప్ భారత్‌లోని ఐదు వేదికల్లో, శ్రీలంకలోని రెండు వేదికల్లో టోర్నమెంట్ జరగనున్నట్లు తెలిసింది. ఈ టోర్నీలో మొత్తం 20జట్లు ప్రాతినిధ్యం వహించనున్నట్లు వచ్చే ఏడాది ఫిబ్రవరి 7నుంచి మార్చి 8వరకు పోటీలు జరగనున్నట్లు ఐసిసి ఇప్పటికే ప్రకటించింది. 20జట్లను నాలుగు గ్రూపులుగా విభజించగా.. ప్రతి గ్రూప్‌లో టాప్-2లో నిలిచిన 8జట్లు సూపర్-8లో పోటీపడనున్నాయి. ఆ తర్వాత టాప్-4జట్లు సెమీస్‌కు చేరుకుంటాయి. ఈ ప్రతిపాదనకు ఐసిసినుంచి ఆమోదం లభించాల్సి ఉంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68